
తెలుగు దినపత్రిక
# కబురు
KABURU TELUGU DAILY
RNI APTEL/1999/00110

ఇలాంటి విజయం కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నా
: విద్యాబాలన్

8 లో..

ఇదండీ..కబురు..



సంపుటి : 22 సంచిక : 335 | సోమవారం నవంబర్ 11 2024 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | వెల-5





## కురుమూర్తి స్వామి దయతోనే
# సీఎం అయ్యాను

పాలమూరు బిడ్డకు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం వచ్చిందంటే కురుమూర్తి స్వామి దయేనని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు.

మహబూబ్‌నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలం అమ్మాపూర్‌లో కురుమూర్తి స్వామిని దర్శించుకున్న అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

పేదల తిరుపతిగా కురుమూర్తిస్వామిని కొలుస్తారని చెప్పారు. ఇక్కడ దర్శించుకుంటే తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నట్లేనన్నారు.

కబురు, చిన్న చింతకుంట: నవంబర్ 10

**పాలమూరు రుణం తీర్చుకుంటాం..**

"ఇప్పటికీ కురుమూర్తి స్వామి ఆలయంలో మౌలిక సదుపాయాలు లేవు. అందుకే రూ.110 కోట్లతో ఘాట్‌రోడ్డు కారిడార్ నిర్మిస్తున్నాం. ఆలయానికి ఏం కావాలో కలెక్టర్ నివేదిక ఇస్తే నిధులు విడుదల చేస్తాం. దేశంలో ఏ నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణంలోనైనా పాలమూరు ప్రజల కృషి ఉంది. మన రాష్ట్రంలో మాత్రం గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్టులు పూర్తి కాలేదు. కేసీఆర్ హయాంలో ఇక్కడికి పరిశ్రమలు, ప్రాజెక్టులు రాలేదు. ఇంకా వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. జిల్లాలో పచ్చని పంటలు పండాలి. మక్తల్, నారాయణపేట్, కొడంగల్ ప్రాజెక్టులను పూర్తిచేస్తాం. పాలమూరు అభివృద్ధిని కొందరు అడ్డుకోవాలని చూస్తున్నారు. ఇక్కడి బిడ్డనై ఉండి సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయకపోతే ప్రజలు క్షమించరు. పాలమూరు ప్రజలు ఓట్లు వేస్తేనే కేసీఆర్ రెండు సార్లు సీఎం అయ్యారు. 12 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు, ఒక సీఎంను ఈ ప్రాంతం ఇచ్చింది. పాలమూరు రుణం తీర్చుకుంటాం. యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు వచ్చేలా చూస్తాం. గ్రామగ్రామానికి, తండాలకు బీటీ రోడ్లు వేసే బాధ్యత నాది. విద్య, వైద్యం, ఉపాధి కోసం నిరంతర కృషి చేస్తాం" అని రేవంత్‌రెడ్డి తెలిపారు. అంతకు ముందు కురుమూర్తి ఆలయ సమీపంలోని ఘాట్ రోడ్డు కారిడార్ నిర్మాణానికి సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం కురుమూర్తి స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. దర్శనానంతరం రేవంత్‌రెడ్డికి అర్చకులు వేదాశీర్వచనాలిచ్చారు. కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, ఇతర నేతలు పాల్గొన్నారు.




## పరిశ్రమల స్థాపనకు
# తెలంగాణ అనుకూలం

కబురు, హైదరాబాద్ నవంబర్ 10



దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో తమ ప్రభుత్వం తీసుకువచ్చిన సులభతర వాణిజ్య విధానాలతో పరిశ్రమల స్థాపనకు అనుకూల వాతావరణం ఏర్పడిందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మలేసియాలో జరిగిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు హాజరైన మంత్రి.. కౌలాలంపూర్‌లో అక్కడి పారిశ్రామిక వేత్తలతో సమావేశమయ్యారు. స్థానిక తెలంగాణ ఎన్‌ఆర్‌ఐలు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. మలేసియా- భారత్‌ల మధ్య వాణిజ్య సంబంధాలు మరింత బలపడాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. పెట్టుబడులతో వచ్చే వారందరికి హైదరాబాద్ ఎంట్రీ పాయింట్‌గా ఆహ్వానం పలుకుతోందన్నారు. డిసెంబరులో తెలంగాణలో పర్యటించేందుకు తాము అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పారిశ్రామిక వేత్తలకు వివరించారు.

ప్రజా ప్రతినిధిగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న తనకు అభినందనలు తెలిపిన వారందరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. రెండున్నర దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో పార్టీలో ఎంతో ప్రాధాన్యతనిచ్చి ప్రోత్సహిస్తూ వచ్చిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గేలకు ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. నలుగురు సీఎంల వద్ద మంత్రిగా పనిచేశానని, వారు తన పట్ల ఎంతో ఆదరాభిమానాలు కనబరిచారని మంత్రి తెలిపారు.



## ఆందోళన చెందవద్దు..
## సర్వే చేసిన సమాచారం అంతా గోప్యంగా


కబురు,హుస్నాబాద్ నవంబర్ 10

సమగ్ర కుటుంబ సర్వే తెలంగాణలో చారిత్రాత్మక ఘట్టమని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు సిద్దిపేటలోని హుస్నాబాద్‌లో సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. 87 వేల మంది ఎన్యుమరేటర్లతో ఈ కార్యక్రమం కొనసాగుతోందన్నారు. దీని వల్ల సంక్షేమ పథకాల్లో కోత ఉండదని, ఆందోళన చెందవద్దని చెప్పారు. సమాచారం అంతా గోప్యంగా ఉంటుందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో కొన్నిచోట్ల సర్వేకు ఇబ్బందులు కలిగిస్తున్నారని.. ఇది సరికాదని చెప్పారు. ఇందులో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని పొన్నం ప్రభాకర్ కోరారు.

## ఇక్కడ హామీలు అమలు చేయకుండా
# మహారాష్ట్రలో రేవంత్ అబద్ధాలు

కబురు, హైదరాబాద్ నవంబర్ 10

మహారాష్ట్ర ప్రజలను తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మోసం చేశారని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఇక్కడి మోసాలు చాలవన్నట్లు అక్కడ కూడా ఇదే తరహాలో కొనసాగిస్తున్నారన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 100 రోజుల్లో చేస్తామన్న కాంగ్రెస్ హామీలు ఎక్కడ అమలవుతున్నాయని హరీశ్‌రావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు రూ.2,500 ఇస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఇప్పటికి 11 నెలలు అవుతోందని.. మహిళలకు డబ్బులు ఇచ్చారా అని ఆయన ప్రశ్నించారు. మహారాష్ట్రకు వెళ్లి మాత్రం తెలంగాణలో హామీలు అమలు చేసినట్లు చెబుతున్నారన్నారు.



02



కబురు, హైదరాబాద్ నవంబర్ 10

అదానీ, అంబానీల దోపిడీ వ్యవస్థకు చెక్ పెట్టాల్సిన అవసరం ఉన్నదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. జారండ్‌రాష్ట్రం రాంఘర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ మీటింగ్‌లో ఆయన ఆదివారం పాల్గొన్నారు.

# విద్వేషాలను రగిలించే వారికి దేశాన్ని ఇవ్వకూడదు

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. అదానీ, అంబానీ వంటి కొద్దిమంది క్రోనీ క్యాపిటలిస్ట్ నుంచి జారండ్‌కు విముక్తి కల్పించాలని కోరారు. ఇండియా కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. ఏఐసీసీ అగ్రనేత మల్లిఖార్జున ఖర్గే నాయకత్వంలో రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి దాకా జోడో యాత్ర చేసి దేశంలోని ప్రజాస్వామిక శక్తులను ఏకం చేశారని అన్నారు. విద్వేషాలను రగిలించే వారికి దేశాన్ని ఇవ్వకూడదనే లక్ష్యంతో రాహుల్ ఉన్నారన్నారు.

02

## కోలుకోలేని విధ్వంసం సృష్టించి విజయోత్సవాలా?

కబురు, హైదరాబాద్ నవంబర్ 10

కోలుకోలేని విధ్వంసం సృష్టించి విజయోత్సవాలు చేసుకుంటున్నారా అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. ఎనుముల వారి ఏడాది ఏలికలో.. ప్రజల బతుకు చీలికలు, పీలికలే అని ఎద్దేవా చేశారు. ఇది విజయోత్సవం కాదు.. కుంభకోణాల మేళా అని విమర్శించారు.



02

## తెలంగాణలో గ్రూప్-3 పరీక్షల హాల్ టికెట్లు విడుదల

కబురు, హైదరాబాద్ నవంబర్ 10

తెలంగాణలో గ్రూప్-3 పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను టీజీపీఎస్సీ విడుదల చేసింది. ఈ నెల 17, 18 తేదీల్లో పరీక్ష నిర్వహించనున్నారు. ఈ నెల 17న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1 పరీక్ష జరగనుంది. అదే రోజు మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 పరీక్ష నిర్వహిస్తారు. 18న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-3 పరీక్ష ఉండనుంది. ఈ పోస్టులకు 5.36 లక్షల మందికిపైగా దరఖాస్తు చేసుకున్నారు. ఉదయం జరిగే పరీక్షలకు 9.30 తర్వాత, మధ్యాహ్నం జరిగే పరీక్షకు 2.30 అనంతరం పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించబోమని ఇటీవల టీజీపీఎస్సీ స్పష్టం చేసింది. అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టికెట్ కాపీని భద్రంగా పెట్టుకోవాలని, తొలిరోజు పేపర్-1 పరీక్షకు హాజరైన హాల్‌టికెట్‌ను మిగతా పరీక్షలకు ఉపయోగించాలని పేర్కొంది. ప్రశ్నపత్రాలు, హాల్‌టికెట్లను నియామక ప్రక్రియ ముగిసేవరకు భద్రంగా పెట్టుకోవాలని సూచించింది.



తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
కబురు
KABURU TELUGU DAILY

## సంపాదకీయం

# సనాతన ధర్మంలో మనుస్మృతి భాగమా?

సామాజిక మార్పులు, సమన్యాయం అనే కోణాల నుంచి సనాతనధర్మంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయితే అవి చాలావరకు హిందూ ధర్మ గ్రంథమైన మనుస్మృతిపై కేంద్రీకృతమవుతున్నాయి. హిందూ జీవన విధానంలో మనుస్మృతికి విశేష చారిత్రక ప్రాముఖ్యత ఉన్నది. సమాజంలో అంతస్తులు, కులం, కుటుంబ జీవితంలో మగ-ఆడ పాత్రల గురించి మనుధర్మం చెప్పిన విషయాలు నిశితంగా ప్రశ్నింపబడుతున్నాయి. వర్తమాన కాలంలో వాటి నైతిక అవసరాన్ని విమర్శకులు ఒప్పుకోవడం లేదు. మనుస్మృతిపై ఈ విమర్శ తరచుగా సనాతనధర్మంపై పరోక్ష విమర్శే అవుతోంది. మనుస్మృతిని, సనాతన ధర్మాన్ని ఒకటిగా చేసి సనాతనధర్మాన్ని తప్పుగా అన్వయిస్తున్నారు. మనుస్మృతిలో ఉన్న అసమానతలు సనాతనధర్మంలో భాగమని పొరబడుతున్నారు. సనాతన ధర్మాన్ని వ్యతిరేకిస్తున్నారు. మనుస్మృతిని సనాతనధర్మంతో ఎలా ముడిపెట్టారో, మారుతున్న కాలంలో ఆ అనుసంధానాన్ని, ఈనాటి యోగ్యత, విలువ, నైతిక ప్రమాణాలను బట్టి ఎందుకు పునః పరిశీలించాలో, చాలామంది వాదనలోని పస ఏమిటో అర్థం చేసుకుందాం.సనాతన ధర్మం హిందూ ఆధ్యాత్మికతకు పునాది. శాశ్వతమైన, అందరికీ వర్తించే సూత్రాలను అది ప్రవచిస్తుంది. అవి: సత్యం, ధర్మం, అహింస, ఆత్మజ్ఞానం కోసం ప్రయత్నంపై కేంద్రీకృతమై ఉన్నాయి. వ్యక్తిగత విముక్తి (మోక్షం) మీద దృష్టిపెట్టిన సనాతనధర్మం, నీతిమంతమైన జీవనం, ప్రపంచ సామరస్యాన్ని నొక్కి చెబుతుంది. ఒక ప్రత్యేక చరిత్ర గ్రంథమైన మనుస్మృతితో పోలిస్తే, సనాతనధర్మం కాలానుగుణంగా మారే స్వభావం కలిగిన ఒక పెద్ద ఆధ్యాత్మిక వ్యవస్థ.వేద కాలంలోనే సామాజిక విభజనలపై ప్రాథమిక సూచనలు ఉన్నాయి. వర్ణ అనే పదం ఋగ్వేద కాలంలోనే ముందుకు వచ్చింది. ఋగ్వేదంలోని పురుషసూక్తం మంత్రంలో ఈ విషయం ప్రస్తావించబడింది. ఇది ప్రధానంగా వృత్తి ఆధారంగా ఉండేది కాని వంశ పారంపర్యం కాదు. వృత్తినిబట్టి కుల గుర్తింపు ఎక్కువగా ఉండేది. ఉపనిషత్తుల కాలంలో తాత్విక చింతన, సత్యాన్వేషణ పెరిగాయి. అదే కాలంలో సామాజిక విభజనలూ స్థిరపడటం ప్రారంభమైంది. రామాయణ కాలంలో మన సమాజంలో నాలుగు ప్రధాన వర్ణాలు స్థిరపడ్డాయి : బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు. బ్రాహ్మణులు విద్యాబోధన, వేదాధ్యయనం చేసేవారు. క్షత్రియులు రాజ్యపాలన, యుద్ధ విద్యలో నిష్ణాతులు. వైశ్యులు వాణిజ్యం, వ్యవసాయంతో జీవించేవారు. శూద్రులు ఇతర వర్ణాలకు సేవలు అందించేవారు. అయితే ఈ వ్యవస్థ సులభంగా మారే సౌలభ్యం ఉండేది. చోరుడు అయిన వాల్మీకి మహర్షిగా మారడం అందుకొక ఉదాహరణ. మహాభారత కాలంలో కూడా వర్ణ వ్యవస్థ కొనసాగినా, వ్యక్తి గుణగణాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేవారు. కర్ణుడు సూత పుత్రుడిగా పుట్టినా, అతని యోధ గుణాలను గుర్తించి, మహావీరుడిగా గౌరవించారు. ఆ కాలంలో జన్మకంటే కర్మకే ప్రాధాన్యత ఇచ్చిన సమాజం ఉండేది.బౌద్ధ యుగంలో బుద్ధుడు కుల వ్యవస్థను తీవ్రంగా విమర్శించాడు. ఆయన దృష్టిలో మనిషి విలువ అతని జన్మతో కాదు, కర్మతో నిర్ణయించబడాలి. బౌద్ధ సంఘంలో అన్ని కులాల వారికి ప్రవేశం కల్పించారు. ఇది సమాజంలో సమానత్వ భావనను పెంపొందించింది.సుమారు క్రీ.పూ. 200 నుంచి క్రీ.శ. 200 మధ్య కాలంలో విరచితమైన మనుస్మృతి 'మనుధర్మశాస్త్రం'గా సుప్రసిద్ధమయింది. మనుస్మృతి నిర్దేశించిన కుల వ్యవస్థ కఠినమైంది. ప్రతి కులానికి నిర్దిష్ట వృత్తులు, ఆచారాల నిర్ణయాలు, జన్మాధారిత కుల నిర్ణయం, వివాహ నియమాలు, సామాజిక నియంత్రణలు, అంతర్ కుల వివాహాలపై ఆంక్షలు, సామాజిక హోదా పూర్తిగా జన్మ ఆధారితంగా మారింది. ఇది పురాతన హిందూ సమాజానికి వేర్వేరు సామాజిక వర్గాల విధులు, పాలన, మంచి నడవడిక గురించి క్రోడీకరించడానికి ప్రయత్నించింది. ఇది పురాతన హిందూ సమాజాన్ని చాలా ప్రభావితం చేసింది. ఆ కాలంలో సామాజిక క్రమాన్ని నిలబెట్టడానికి కుల వ్యవస్థ, లింగ భేదం ఎలా పనిచేసిందో చూపిస్తుంది. అయితే మనుధర్మ ఆదేశాలు ముఖ్యంగా అంతస్తులు, కులం, స్త్రీ%-%పురుష విషయాలలో ఈనాటి సమానత్వ విలువలతో పొసగవు. అందుకే సనాతనధర్మంలో మనుస్మృతి స్థానాన్ని పునర్%-%వ్యాఖ్యానించాలని లేదా పూర్తిగా తిరస్కరించాలనే డిమాండ్లు పెరుగుతున్నాయి.మనుస్మృతిపై విమర్శలు, ముఖ్యంగా కుల కోణం నుంచి వ్యక్తమవుతున్న ఆక్షేపణలు సనాతనధర్మం పట్ల అభిప్రాయాలను ఎందుకు ప్రభావితం చేస్తున్నాయి? కాల క్రమంలో కుల వ్యవస్థ మరింత సంక్లిష్టమైంది. ప్రాంతీయ వృత్తులు, జాతి ఆధారంగా ఉపకులాలు ఏర్పడ్డాయి. కుల ఆధారిత వృత్తులు తరతరాలుగా కొనసాగాయి. అస్పృశ్యత వంటి సామాజిక దురాచారాలు బలపడ్డాయి. ప్రాచీన హిందూ సామాజిక నిర్మాణంలో మనుస్మృతి పోషించిన పాత్రను సనాతనధర్మంతో ముడిపెట్టారు. చాలా హిందూ గ్రంథాలు ఆధ్యాత్మిక, నైతిక విలువలను నొక్కి చెప్పినప్పటికీ, మనుస్మృతి చూపించిన సామాజిక ప్రభావం వల్ల హిందుత్వాన్ని కులంతో ముడిపడి ఉన్నదిగా చూస్తున్నారు. ఇదే కుల వ్యవస్థ సనాతనధర్మంలో అంతర్భాగమని భావించేందుకు దారితీస్తోంది.ఆదిశంకర, రామానుజ, బసవ, వివేకానంద, అంబేద్కర్ వంటి సంస్కర్తలు మనుస్మృతిలోని వివక్షపూరిత అంశాలను బహిరంగంగా విమర్శించారు. అంబేద్కర్ కుల వివక్షను నిరసిస్తూ మనుస్మృతి ప్రతులను బహిరంగంగా తగలబెట్టారు. సామాజిక న్యాయం, మానవ గౌరవంపై ఆధారపడిన ధర్మం కోసం వాదించారు. సనాతనధర్మం కాలానుగుణంగా అందరి మేలుకోసం, అందరినీ కలుపుకుపోయే సమ్మిళిత విలువలతో సరిపోతుందని, మనుస్మృతి నిర్దేశించిన సామాజిక కఠినత్వాలను అధిగమించుతుందని హిందూ మత సంస్కర్తలు వాదించారు. హిందుత్వంపై అవగాహన లోపంతో నవీన విమర్శకులు చాలామంది మనుస్మృతిలో ఉన్న కుల ఆధారిత నియమాలే మొత్తం సనాతనధర్మానికి కేంద్రమని తప్పుగా భావిస్తున్నారు. వాస్తవానికి, సనాతనధర్మం వేదాలు, ఉపనిషత్తులు, భగవద్గీత వంటి వైవిధ్యపూరిత బోధనలను కలిగి ఉంది. ఇవి కుల వ్యవస్థ కంటే, నైతిక సూత్రాలు, వ్యక్తిగత విధులను (స్వధర్మం) గురించి ఎక్కువగా వివరించుతాయి.హిందూ ధర్మ సంప్రదాయానికి ఒకే అధికారిక గ్రంథం లేదు. మనుస్మృతి చారిత్రకంగా సామాజిక నిర్మాణాలను ప్రభావితం చేసినప్పటికీ, భగవద్గీత, ఉపనిషత్తుల వంటి ఇతర గ్రంథాలు ఆధ్యాత్మిక సమానత్వం, వ్యక్తిగత ఎదుగుదల గురించి నొక్కి చెబుతాయి. ఈ గ్రంథాలు ఈనాటి విలువలతో సరిపోతాయి. సామాజికంగా కఠినమైన మనుస్మృతి నియమాల కంటే సనాతనధర్మ ప్రాథమిక విలువలను అవి నొక్కి చెబుతాయి.మనుస్మృతి మొదట్లో హిందూ సమాజాన్ని రూపొందించినప్పటికీ, దాని సామాజిక సిద్ధాంతాలు, ముఖ్యంగా కులం, స్త్రీ-పురుష సంబంధిత విషయాలు ఆధునిక నైతిక విలువలతో సరిపోవని చాలా మంది నమ్ముతున్నారు. సనాతనధర్మంలోని ప్రధాన విలువలు- సత్యం, ధర్మం, అహింస, నీతిమంతమైన జీవన విధానం మనుస్మృతి నిర్దేశాలను అధిగమిస్తాయి. సామాజిక విలువలు మారుతున్న కొద్దీ హిందూ తత్త్వశాస్త్రం కూడా ప్రాశస్త్యం కలిగి ఉండేలా చేస్తుంది.మనుస్మృతిని సనాతనధర్మం నుంచి వేరుచేయవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా అంతస్తులు, కుల, లింగ వివక్షలను సనాతనధర్మం ప్రబోధించలేదని, ప్రోత్సహించదని అర్థం చేసుకోవాలి. హిందూ ధర్మానికి ప్రాతిపదికలుగా వేదాలు, ఉపనిషత్తులను మాత్రమే గుర్తించి గౌరవించాలి.

# టైగర్ రిటర్న్స్.. ఇలాగే వెళ్లింది..!
# నిర్మల్ జిల్లాలో మళ్లీ బెబ్బులి భయం



నిర్మల్ జిల్లాలో బెబ్బులి సంచారం కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. పది రోజులుగా పది గ్రామాల రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేసిన బెబ్బులి సరిహద్దు దాటినట్టే దాటి మళ్లీ తిరిగొచ్చింది. సారంగపూర్ , నర్సపూర్ , కుంటాల మండలాల ప్రజలను ముప్పు తిప్పలు పెడుతోంది. పశువుల మంద మీద దాడి చేసి మూడు పశువులను హతమార్చింది. పులి దాడి నేపథ్యంలో అలర్ట్ అయిన అటవిశాఖ ట్రాప్ కెమెరాలతో నిఘా పెంచింది. ఎప్పుడు ఎటు వైపు నుండి వచ్చి దాడి చేస్తుందో తెలియక పశువుల కాపారులు, రైతులు బిక్కుబిక్కుమంటూ గడుపుతుంటే వలస వచ్చిన పులిని కంటికి రెప్పలా కాపాడుకునేందుకు అటవిశాఖ చెమటోడుస్తోంది.నిర్మల్ జిల్లాలోని సారంగపూర్ , కుంటాల, నర్సాపూర్ మండలాల పరిదిలో సంచరిస్తున్న బెబ్బులి పదికి పైగా గ్రామాల్లో టెన్షన్ పుట్టిస్తోంది. జిల్లాలో ని మూడు మండలాల ప్రజలను మూడు వారాలుగా ముప్పు తిప్పలు పెట్టిన బెబ్బులి.. బైంసా డివిజన్ రేంజ్ లోని సూర్యపూర్ నుండి బార్డర్ దాటి మహారాష్ట్ర అప్పారావ్ పేట్ పారెస్ట్ లోకి వెళ్లిపోయింది. అమ్మయ్యా బెబ్బులి టెన్షన్ తప్పిందని మూడు మండలాల జనం ఊపిరి పీల్చుకునే లోపే మళ్లీ నేనొచ్చాశానంటూ పాదముద్రలతో కబురంపింది బెబ్బులి.మహారాష్ట్ర సరిహద్దుకు వంద మీటర్ల దూరం లోని అప్పారావుపేట బీట్ పరిధి వైపు గురువారం ఆనవాళ్లు కనిపించడంతో.. ఇరు రాష్ట్రాల అధికారులు సమన్వయంతో పర్యవేక్షణ చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర సరిహద్దులు దాటే వీలుందని ఇక్కడి అధికారులు మహారాష్ట్ర ఎస్ఆర్వో, అధికారు లకు పులి సంరక్షణ బాధ్యతలను అప్పగించేందుకు నివేదికలు రూపొందించారు. హమ్మయ్య పులి వెళ్లిందని ఊపిరిపీల్చుకున్న తరుణంలో శుక్రవారం మళ్లీ కుంటాల, హన్మాన్ నగర్ తండా ప్రాంతాల్లో ప్రత్యక్షమైంది బెబ్బులి. ఈ బెబ్బులి వయస్సు 6 ఏళ్ల పైగానే ఉంటుందని.. మహారాష్ట్రాలోని పెనుగంగా టైగర్ జోన్ లో సంచరించే జాని టైగర్ గా గుర్తించామని తెలిపారు బైంసా ఎఫ్ఆర్వో వేణుగోపాల్. మహారాష్ట్ర లోకి వెళ్లి పోయి మళ్లీ బైంసా డివిజన్ లోకి ఎంట్రీ ఇచ్చిన బెబ్బులి హన్మాన్ తండా మీదుగా ప్రాథమిక పాఠశాల వెనక వైపు నుంచి అడవిలోకి వెళ్లిపోయిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపినట్టు పేర్కొన్నారు ఎఫ్ఆర్వో. అడవంతా నాదే అన్నట్టుగా బైంసా డివిజన్ లోని అటవి ప్రాంతంలో బెబ్బులి సంచారం కొనసాగుతోంది. నర్సాపూర్ ( జి ) అడవుల్లో ఆరు బృందాలు , 15 ట్రాప్ కెమెరాలతో టైగర్ కోసం సేవ్ టైగర్ ఆపరేషన్ కొనసాగిస్తోంది అటవిశాఖ.

## ఇక్కడ హామీలు అమలు చేయకుండా
## మహారాష్ట్రలో రేవంత్ అబద్ధాలు

మొదటిపేజీ తరువాయి

"అధికారంలోకి వచ్చిన వారంలోనే రుణమాఫీ చేస్తామన్నారు.. చేశారా? కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలు పూర్తిగా అమలు చేయలేదు. 20 లక్షల మంది రైతులకే రుణమాఫీ చేశారు. ఇంకా 22 లక్షల మందికి చేయాల్సి ఉంది. ఆలస్యంగా చేసిన రుణమాఫీ వల్ల రైతులు వడ్డీ కట్టాల్సి వచ్చింది. హామీలు అమలు చేయకుండా మహారాష్ట్రలో అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. ఇచ్చిన హామీలు తప్పామని అక్కడ చెప్పాలి. రైతు భరోసా లేదు.. రైతు కూలీలకు రూ.12 వేలు ఇవ్వలేదు. వరి పంటకు రూ.500 బోనస్ ఇస్తున్నామని మహారాష్ట్రలో చెప్పారు. అన్నదాతలకు ఎవరికైనా బోనస్ వచ్చిందా? 11 నెలల్లో రేవంత్ రెడ్డి ఒక్క ఇల్లూ కట్టలేదు.. కానీ కూలుస్తున్నారు. పింఛన్లు పెంచి ఇస్తామని చెప్పారు.. ఇచ్చారా? 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని ప్రచారం చేసుకుంటున్నారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు.. ఇవ్వలేదు. మీరు ఇచ్చిన 50 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చింది ఎవరు? ఇప్పటి వరకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు" అని హరీశ్‌రావు విమర్శించారు.

## విద్వేషాలను రగిలించే వారికి దేశాన్ని ఇవ్వకూడదు

మొదటిపేజీ తరువాయి

విశాల భారతదేశంలో ప్రేమ అనే దుకాణం తెరిచి అన్ని జాతులు, మతాలకు సమాన అవకాశాలు ఇవ్వాలనేది రాహుల్ టార్గెట్ అన్నారు. దేశంలోని వనరులు, సంపద, ప్రభుత్వ రంగ సంస్థలు ఈ దేశ ప్రజలకే చెందాలని కాంగ్రెస్ పార్టీ ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతుందన్నారు. ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపిస్తేనే ఝార?ండ్ వనరులు రక్షించబడతాయని అన్నారు. ఈ దేశ సంపద జనాభా నిష్పత్తికి అనుగుణంగా పంపిణీ జరగాలి అంటే రాజ్యాంగాన్ని రక్షించుకొని ముందుకు పోవాలన్నారు. ఇది కేవలం ఇండియా కూటమితోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ నాయకులు గులాం అహమద్ మీర్, ఏఐసీసీ సెక్రటరీ సిరివెళ్ల ప్రసాద్, ఝార్ఖండ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్ కేశవ్ కమలేష్ మహతో, షహ నాజ్ అన్వర్, మైనారిటీ సెల్ అధ్యక్షులు తారీక్ అన్వర్, షకీల్ అహ్మద్ పాల్గొన్నారు.

## కోలుకోలేని విధ్వంసం సృష్టించి విజయోత్సవాలా?

మొదటిపేజీ తరువాయి

"జరపాల్సింది విజయోత్సవాలు కాదు.. ప్రజావంచన వారోత్సవాలు. మూసీలో రూ.లక్షన్నర కోట్ల మూటల వేట. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్‌లో రూ.వేల కోట్ల కాసుల వేట. బావమరిదికి అమృత్ టెండర్లు, మంత్రుల కుమారులకు రూ.వేల కోట్ల కాంట్రాక్టులు. సీఎం, మంత్రులు చేసుకోవాల్సింది విజయోత్సవాలు కాదు.. కరప్షన్ కార్నివాల్. పరిపాలనా వైఫల్యాలకు కేరాఫ్ కాంగ్రెస్ సర్కార్. సంక్షోభం తప్ప సంతోషం లేని పాలనకు చిరునామా రేవంత్ సర్కార్. ఏ ముఖం పెట్టుకొని విజయోత్సవాలు నిర్వహిస్తారు. పేదల ఇళ్లు కూల్చి రోడ్డున పడేసిన కాంగ్రెస్ సర్కార్‌కు అసలు మనసే లేదు" అని కేటీఆర్ విమర్శించారు.

## సరూర్‌నగర్‌లో ప్రేమోన్మాది కాల్పులు



సరూర్ నగర్‌లో కాల్పుల కలకలం రేగింది. ప్రేమోన్మాది.. యువతి తండ్రిపై గన్‌తో కాల్పులు జరిపాడు. యువతి తండ్రి కంటిలో నుంచి బుల్లెట్ దూసుకెళ్లింది. స్థానికుల వివరాలు ప్రకారం.. కొన్నాళ్లుగా బల్వీందర్ సింగ్, మన్విత ప్రేమించుకుంటున్నారు. దీంతో మన్వితను ఆమె తండ్రి రేవంత్ ఆనంద్ దూరంగా పంపేశాడు. దీంతో కక్ష పెంచుకున్న బల్వీందర్‌సింగ్.. యువతి తండ్రిపై కాల్పులు జరిపినట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## టెన్త్ పబ్లిక్ పరీక్షల ఫీజు చెల్లింపుల షెడ్యూల్ వచ్చేసింది.. చివరి తేదీ ఇదే



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు వచ్చే మార్చిలో జరిగే పబ్లిక్ పరీక్షలు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించేందుకు షెడ్యూల్ విడుదలైంది. నవంబర్ 18వ తేదీలోగా ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా పరీక్షల ఫీజు చెల్లించాలని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ ఎ కృష్ణారావు తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వ పరీక్షల విభాగం పరీక్షల ఫీజుకు సంబంధించిన షెడ్యూల్‌ను జారీ చేసింది. రూ.50 నుంచి రూ.500 ఆలస్య రుసుంతో డిసెంబరు 21వ తేదీ వరకు ఫీజు చెల్లించడానికి గడువు ఇచ్చింది. పరీక్షల ఫీజును రూ.125గా నిర్ణయించామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన విద్యార్థులు పట్టణాల్లో కుటుంబ వార్షిక ఆదాయం రూ.24 వేలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.20 వేల లోపు ఉన్నట్లయితే వారంతా ఆదాయ ధ్రువపత్రం సమర్పిస్తే పరీక్ష ఫీజు నుంచి మినహాయింపు ఉంటుందని పరీక్షల విభాగం డైరెక్టర్ ఎ కృష్ణారావు తెలిపారు. కాగా ఈ ఏడాది పదో తరగతి పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 5.25 లక్షల మందికిపైగా విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు సమాచారం.

### టీసీఎస్, ఎన్ఎస్‌డీసీ ఆధ్వర్యంలో జాతీయ నైపుణ్య పరీక్షలు

దేశంలోని నిరుద్యోగులు, విద్యార్థులు, వృత్తి నిపుణులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచేందుకు టీసీఎస్, ఎన్ఎస్‌డీసీ ముందుకొచ్చాయి. నిరుద్యోగుల్లో నైపుణ్య స్థాయిని గుర్తించి, మెరుగులు దిద్దేందుకు జాతీయ నైపుణ్య పరీక్ష (ఎన్‌పీటీ)ను తీసుకొచ్చేందుకు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్)తో నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎస్‌డీసీ) ఒప్పందం కుదుర్చుకుంది. దీంతో ప్రతి నెలా ఎన్‌పీటీ నిర్వహించి, పరిశ్రమ స్థాయి గుర్తింపునిచ్చే ధ్రువీకరణ పత్రాలు అందజేసేందుకు టీసీఎస్ అయాన్‌తో ఒప్పందం చేసుకున్నట్లు ఎన్ఎస్‌డీసీ సీఈఓ వేద్ మణి తివారీ ఓ ప్రకటనలో వెల్లడించారు.

### నవంబరు 11న తెలంగాణ టాస్ పది, ఇంటర్ ఫలితాలు విడుదల

తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం(టాస్) ఆధ్వర్యంలో అక్టోబరులో నిర్వహించిన పది, ఇంటర్ పరీక్షల ఫలితాలు ఈ నెల 11వ తేదీ ఉదయం 11 గంటలకు విడుదలవనున్నాయి. ఈ మేరకు పరీక్షల సంచాలకుడు పీవీ శ్రీహరి తెలిపారు. ఫలితాలను టాస్ వెబ్‌సైట్‌లో ఉంచుతామని ఆయన పేర్కొన్నారు.

## కార్లు తరలిస్తున్న కంటైనర్‌లో మంటలు..
## హైవేపై ట్రాఫిక్‌జామ్



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ బైపాస్ రోడ్డులో భారీ అగ్నిప్రమాదం జరిగింది. కార్లు తరలిస్తున్న కంటైనర్‌లో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. దీంతో 8 కార్లు దగ్ధమయ్యాయి. ముంబయి నుంచి హైదరాబాద్‌కు కార్లు రవాణా చేస్తుండగా రంజోల్ వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. జహీరాబాద్ అగ్నిమాపక సిబ్బంది సహా మహీంద్రా అండ్ మహీంద్రా కర్మాగార అగ్నిమాపక శకటం మంటలు ఆర్పేందుకు ప్రయత్నించినా అదుపులోకి రాలేదు. దీంతో హైదరాబాద్-ముంబయి మార్గంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పెద్దఎత్తున వాహనాలు నిలిచిపోయాయి.

# తప్పిదాలకు తావులేకుండా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు...
- చిట్టాపూర్ లో పోలింగ్ బూత్, సమగ్ర సర్వే ప్రక్రియ పరిశీలన...
- బాల్కొండలో ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ...





**కబురు న్యూస్,నిజామాబాద్, నవంబర్ 10 :** ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ,ఇంటింటి కుటుంబ సర్వేలో సమగ్ర సమాచారాన్ని సేకరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు.బాల్కొండ మండలం చిట్టాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే ప్రక్రియను కలెక్టర్ ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి సమాచారం సేకరిస్తున్న తీరును,నిర్ణీత ఫారాలలో ఆయా కోడ్ ల వారీగా వివరాలు నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, సిబ్బందికి పలు సూచనలు చేశారు.సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ,కుల గణన కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే జిల్లాలోని 547 గ్రామ పంచాయతీలతో పాటు నిజామాబాద్ నగర పాలక సంస్థ,బోధన్,ఆర్మూర్భీంగల్ మున్సిపల్ పట్టణాలలో సజావుగా సాగుతోందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా నివాస గృహాలను ఎన్యుమరేషన్ బ్లాక్ లుగా విభజిస్తూ,175 ఇళ్లకు ఒక ఎన్యుమరేటర్ ను,10 మంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్వైజర్ చొప్పున నియమించామన్నారు. సర్వే నిర్వహించాల్సిన తీరుపై శిక్షణా తరగతుల ద్వారా ఎన్యుమరేటర్లు,సూపర్వైజర్లకు క్షుణ్ణంగా అవగాహన కల్పించామని అన్నారు.సమగ్ర సర్వేను ఆర్డీఓలు,ఎంపీడీఓలు,తహాశీల్దార్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు.ఎలాంటి అవాంతరాలు లేకుండా జిల్లాలో సమగ్ర ఇంటింటి సర్వే కొనసాగుతోందని, ప్రజల నుండి సేకరించిన సమాచారాన్ని డేటా ఎంట్రీ ఆపరేటర్ల ద్వారా ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేసేలా అవసరమైన చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు.ఎలాంటి సంశయాలకు లోనవకుండా ప్రజలు సర్వే ప్రక్రియలో భాగస్వాములై తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.అంతకుముందు కలెక్టర్ చిట్టాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో గల పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు.ప్రత్యేక ఓటరు సవరణ ప్రక్రియలో భాగంగా చేపడుతున్న ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు.ఇదివరకు నిర్వహించిన ఇంటింటి పరిశీలన సందర్భంగా గుర్తించిన కొత్త ఓటర్ల పేర్లు ఓటరు జాబితాలో చేర్చబడ్డాయా లేదా అన్నది క్షుణ్ణంగా పరిశీలించాలని బీఎల్ఓ,సూపర్వైజర్లకు సూచించారు.అదేవిధంగా ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు,మృతి చెందిన ఓటర్ల వివరాలు ఓటరు జాబితా నుండి తొలగింపు జరిగిందా లేదా అన్నది పరిశీలించుకోవాలని అన్నారు.అనంతరం కలెక్టర్ బాల్కొండ మండల కేంద్రంలో సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు.రైతు వారీగా ధాన్యం కొనుగోలు,బిల్లుల చెల్లింపుల వివరాలతో కూడిన రిజిస్టర్ ను పరిశీలించారు.రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు రవాణా చేసిన వివరాలతో కూడిన ట్రక్ షీట్లను తనిఖీ చేశారు.వెంటదివెంట ఓపీఎంఎస్ ఎంట్రీలు చేయాలని,తద్వారా రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరుగుతాయని కేంద్రం నిర్వాహకులకు సూచించారు.సన్నధాన్యం,దొడ్డుధాన్యం వివరాలను ఆన్లైన్ నమోదు సందర్భంగా జాగ్రత్తగా నమోదు చేయాలని అన్నారు.కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్,బాల్కొండ ఎంపీడీఓ విజయభాస్కర్,తహాశీల్దార్ శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# నేడే గురుకుల జోనల్ క్రీడా పోటీలు ప్రారంభం.





## జోనల్ స్థాయి క్రీడలకు సర్వం సిద్ధం

**కబురు న్యూస్ బాన్సువాడ నవంబర్ 10** బాన్సువాడ మండలంలోని బోర్లం క్యాంప్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సోమవారం జోనల్ స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం కానున్నట్లు ప్రిన్సిపల్ శైలజ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిద్దిపేట్, కామారెడ్డి జిల్లాలోని 15 గురుకుల పాఠశాలకు సంబంధించిన 1275 మంది క్రీడాకారులు కబడ్డీ,ఖోఖో, వాలీబాల్, లాంగ్ జంప్, హై జంప్ క్రీడా పోటీలలో పాల్గొనున్నట్లు ఆమె తెలిపారు.

# సమగ్ర కులగణన సర్వే చేపట్టిన అధికారులు



**కబురు న్యూస్ బాన్సువాడ నవంబర్ 10** బాన్సువాడ మండలంలోని ఇబ్రహీంపేట్ గ్రామంలో ఆదివారం సమగ్ర కుల గణన సర్వేలో భాగంగా ఎంపీఓ సత్యనారాయణ రెడ్డి సర్వే తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేలో ఎన్యుమారేటర్స్ ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా సర్వే చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ షాబుద్దీన్, చాంద్, ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

# హెగ్డేవార్ జన్మభూమి తెలంగాణలో ఉండడం గర్వకారణం..

**– హర్యానా గవర్నర్ దత్తాత్రేయ..**





**కబురు న్యూస్,బోధన్ నవంబర్10..** హెడ్గేవర్ జన్మభూమి తెలంగాణలో ఉండడం గర్వకారణం అని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గం రెంజల్ మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమంలో నిర్వహించే గోదావరి హారతి కార్యక్రమంలో బండారు దత్తాత్రేయ పాల్గొని హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తాను హర్యానాకు గవర్నర్ కావచ్చు కానీ తెలంగాణ బిడ్డేనని గుర్తు చేశారు. ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు డాక్టర్ హెడ్గేవార్ పూర్వీకులు సంతతి ఇక్కడి నుండే మొదలైందని, వారి వల్లనే ఆర్ఎస్ఎస్ దేశంలో చాలా పెద్ద గొప్ప సంస్థగా పేరుగాంచిందని కొనియాడారు. డాక్టర్ హెడ్గేవార్ సంఘ నిర్మాత అని, ఆయన గొప్ప దేశభక్తులని కీర్తించారు. హెడ్గేవార్ జన్మభూమి తెలంగాణలో ఉండడం చాలా గర్వంగా గర్విస్తున్నామన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపించి 100 ఏళ్ళు పూర్తి కావస్తున్న తరుణంలో కందకుర్తిలో డాక్టర్ హెడ్గేవార్ యొక్క స్మృతి మందిరాన్ని నిర్మించాలని సంఘ పెద్దలు నిర్ణయించుకున్నారని తెలిపారు. కందకుర్తిలో విద్యా, వైద్యం,భారతీయ ప్రాచీన సాంప్రదాయాలు హెడ్గేవార్ యొక్క చరిత్ర ను అన్నింటిని ప్రజ్వలింపే పథకాన్ని ఇక్కడ చేపడుతున్నట్లు తెలిసిందన్నారు. తాను ఎంత పెద్ద గొప్ప పదవిలో ఉన్న మొదటగా తాను ఒక స్వయంసేవకుడినేనని గుర్తు చేశారు. తాను ఇంత గొప్పగా ఎదగడానికి కారణం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అని తెలిపారు.

# మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..

## జిల్లా అధ్యక్షులు గాదం సత్యనారాయణ



**కబురు న్యూస్ బాన్సువాడ నవంబర్ 10** మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని 100% సబ్సిడీతో ఉచితంగా చేప పిల్లలు అందజేయడం ఎంతో అభినందనీయమని జిల్లా అధ్యక్షుడు గాదం సత్యనారాయణ అన్నారు. ఆదివారం బాన్సువాడ మండలంలోని ఇబ్రహీంపేట్ గ్రామ ఊర చెరువులో పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి ఆదేశానుసారం 1,90,000 చేప పిల్లలను స్థానిక నాయకులతో కలిసి చెరువులో వదిలారు. ఈ కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి గణేష్, నాయకులు ఉద్దెర హన్మాండ్లు, గ్రామ పార్టీ అధ్యక్షుడు బండి సాయిలు యాదవ్, గ్రామ గంగపుత్ర సంఘం అధ్యక్షులు రమేష్, సాయిలు, భూమ్ బోయి, సాయిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వర్గీకరణపై తీర్పు వచ్చాక మాల జాతిలో అభద్రత

**– చెన్నూర్ ఎమ్మెల్యే డాక్టర్ వివేక్...**



**కబురు న్యూస్,నిజామాబాద్,నవంబర్ 10 :** ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన తర్వాత మాల జాతిలో అభద్రత భావం నెలకొందని,కాంగ్రెస్ నాయకులు,చెన్నూర్ ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ అన్నారు.నిజామాబాద్ నగరంలో జరిగిన మాలల ఆత్మగౌరవ సభలో ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పై సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం కరెక్ట్ కాదు అని చెప్పా అని పేర్కోన్నారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు వచ్చాక మాల జాతిలో అభద్రత నెలకొందని ఇప్పుడు మేల్కోపోతే మాల జాతి భవిష్యత్తు ఆగాధంలో పడుతుంది.సొంత పనులు పక్కన పెట్టాల్సిన టైం వచ్చిందని అన్నారు.భయం ముసుకు వీడి ధైర్యం చూపాలే,అన్ని రాజకీయ పార్టీలకు మన సత్తా అర్థమయ్యేలా ఐక్యత చాటాలే అని పిలుపు నిచ్చారు.రాష్ట్ర జనాభాలో మాల కమ్యూనిటీది రెండవ స్థానం 30 లక్షల మంది జనాభాను తక్కువ చేసి చూపిస్తున్నారు.మాల జాతి ఐక్యతను చీల్చడానికి కుట్రలు జరుగుతున్నాయి.ఐక్యత సాధించడానికి మా నాన్న స్ఫూర్తితో బయటకు వచ్చా అని వివేక్ అన్నారు.ఈడి,ఇన్కమ్ టాక్స్ రైడ్లతో భయపెట్టడానికి ప్రయత్నించారు.ఉద్యమం నుంచి బయటకు వస్తే కేంద్రంలో మంత్రి పదవి ఇస్తామన్నా దేనికి లొంగలేదు.. స్వరాష్ట్రాన్ని సాధించా అని గుర్తు చేశారు. సీఎంగా కేసీఆర్ ఉన్నప్పుడు నా ఫ్యాక్టరీ క్లోజ్ చేయించారు.నామీద ఎప్పటికీ ఎలాంటి ప్రెజర్స్ పని చేయలేవు. మా నాన్న కాకా వెంకటస్వామి బోధనలతో పెరిగిన వాడిని,నష్టాలు,కష్టాలు వచ్చినా పట్టించుకునే వాడిని కాదు,ఏసీబీ దాడులు 90 శాతం మాల ఉద్యోగులపైనే జరుగుతున్నాయి అని అవేధన వ్యక్తం చేశారు. డిసెంబర్ 1న హైదరాబాద్లో తలపెట్టిన సభను గ్రాండ్ సక్సెస్ చేయాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాల మహనాడు రాష్ట్ర అధ్యక్షులు చెన్నయ్య, నాయకులు అలుక కిషన్,ఎడ్ల నాగరాజు,అమృత్,విజయ్,రామచందర్,అంగరి ప్రదీప్,ఎల్లమయ్య,స్వామి దాస్, చోక్కందేవిదాస్,మోహన్ రావు,ఎడ్ల సంజీవయ్య,వాగ్మారే సుభాష్,సర్వయ్య,విజయ్ కుమార్,జయపాల్,సుంకరమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మేరు సంఘం అంటేనే ఐక్యమత్యానికి మారు పేరు

**మేరు సంఘ భవనాన్నిప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్...**






**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,నవంబర్ 10 :** మేరు సంఘం అంటేనే ఐక్యమత్యానికి మారు లఎరని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు.ఆదివారం నగరంలోని నిజామాబాద్ మేరు సంఘం భవన పునః ప్రారంభనికి ముఖ్యఅతిథిగా నిజామాబాదు అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,నిజామాబాదు మేరు సంఘం సంఘం పెద్దలతో గత ముప్పై ఏళ్ల అనుబంధం ఉందని అన్నారు. సంఘం పెద్దలు ఐక్యమత్యంతో సుందరమైన భవనాన్ని నిర్మించి భావి తరాలకు ఇవ్వడం మేరు కులస్తులు అందరు గర్వించదగ్గ విషయం అన్నారు.కేంద్ర ప్రభుత్వం విశ్వకర్మ యోజన ధ్వరా చేతి వృత్తుల,కుల వృత్తులను ప్రోత్సాహించడం జరుగుతుందని అన్నారు,మేరు సంఘ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కృషి చేస్తారని అన్నారు.నూతనంగా ఎన్నికైన వివిధ తర్పల సంఘాల అధ్యక్ష,కార్యదర్శుల కార్యవర్గాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రమాణస్వీకారం చేయించారు.అనంతరం ఎమ్మెల్యేకి మేరు సంఘం పెద్దలు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గడుగు రోహిత్,మేరు సంఘ కుల పెద్దలు మేరు సంఘం జిల్లా అధ్యక్షులు సోమ హనుమంత్ రావు,మాజీ జిల్లా అధ్యక్షులు గంగ కిషన్,కొట్టురు దేవి దాస్,జిల్లా కో శాధికారి చంద్రకాంత్,మేరు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మకు హాజరైన పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి



కబురు న్యూస్ బాన్సువాడ నవంబర్ 10
బాన్సువాడ పట్టణంలోని టీచర్స్ కాలనీలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన తున్కిపల్లి బాల్ రెడ్డి దశ దిన కర్మకు ఆదివారం పార్టీ ఇన్చార్జి ఏనుగు రవీందర్ రెడ్డి హాజరై నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మాసానీ శేఖర్ రెడ్డి,నాయకులు యలమంచిలి శ్రీనివాస్ రావు, మాసానీ శ్రీనివాస్ రెడ్డి,ప్రతాప్ సింగ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత బాలకృష్ణ,డిసిసిబి డైరెక్టర్ కమలాకర్ రెడ్డి, ఉద్దేరా హన్మాండ్లు,అమ్జాద్, తదితరులు పాల్గొన్నారు.

## సర్వే పనితీరును పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



కబురు న్యూస్ బాన్సువాడ నవంబర్ 10
బాన్సువాడ మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో జరుగుతున్న సమగ్ర కుల గణన సర్వేను ఆదివారం మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని ఎన్యుమరేటర్స్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## గోవూరులో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేసిన నాయకులు



కబురు న్యూస్ బాన్సువాడ నవంబర్ 10
మోస్రా మండలంలోని గోవూర్ గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు గ్రామ స్టేజి వద్ద నాయకులు బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రైతులు అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని, గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీ బలోపేతంగా ఉందని స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కత్తి శంకర్, ఛైర్మన్ కుర్మే అబ్బయ్య,మాజీ ఉపసర్పంచ్ దొడ్ల సతీష్, శేఖర్ గౌడ్,మాక్బుల్,సుధాకర్ చారి,అనిల్ గౌడ్,చరణ్ రెడ్డి,వెంకట్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, లయక్, అశోక్, సంతోష్,గంగారాం. బీమయ్య. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభయహస్తం కాలనీలో దుప్పట్లు,స్వెటర్ల పంపిణీ



కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,నవంబర్ 10 :
నిజామాబాద్ నగరంలోని అభయ హస్తం కాలనీలో నివసిస్తున్న నిరుపేదలకు ఇండోరోస్ నర్సరీ యజమాని సయీద్ సహకారంతో 50 కుటుంబాలకు, దుప్పట్లు,షటర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ ధనం అనేక మంది దగ్గర ఉంటుంది కానీ దానం చేసే గుణం కొద్దిమందిలో మాత్రమే ఉంటుంది అందుకు అతిథుడు ఇండో రోజ్ నర్సరీ ప్రొప్రైటర్ సయీద్ అని అన్నారు. చలికాలం చలి తీవ్రత దృష్ట్యా శివారు ప్రాంతాల్లోని ప్రజలకు దుప్పట్లు,చిన్నపిల్లలకు స్వెటర్లు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు.గతంలో కూడా కాలనీ ప్రజల దాహార్తి తీర్చడం కోసం సొంత ఖర్చులతో బోర్ వేయించడం జరిగిందని ఉన్నారు.ఈయనకు ప్రజల అండ దండలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో అభయ హస్తం కాలనీ అధ్యక్షులు దేరంగుల కృష్ణ, మునావర్, లక్ష్మణ్, అఖిల్, ఆకాష్, సునీత, కావేరి, సాయవ్వ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలు మారిన ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ న్యాయం చేయాలి

- ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 317 జిఓ ఉపాధ్యాయులకు సొంత జిల్లాలకు బదిలీ చేయాలి...



కబురు న్యూస్,నిజామాబాద్, నవంబర్ 10 :
గత ప్రభుత్వం జారీ చేసిన 317 జీవోతో అనేక మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు అన్యాయం జరిగిందనివెంటనే బాధితులను వారి సొంత జిల్లాలకు బదిలీ చేయాలని ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాల జేఏసీ ప్రతినిధులు డిమాండ్ చేశారు.ఆదివారం 317 జివో 317 డిస్లొకేటెడ్ ఎంప్లాయిస్ అండ్ టీచర్స్ అసోసియేషన్ (డేటా) రాష్ట్ర నాయకులు పడకంటి-అజయ్, కుమార్,దత్తాద్రి,నిజామాబాద్ జిల్లా నాయకులు దినేష్, సురేష్, మారుతి,ప్రవీణ్,వినాయక్,నర్సయ్య,శివ ప్రసాద్,రాజేష్,రమేష్,మహేశ్వరి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిజామాబాద్ దర్నా చౌక్ లో నిర్వహించారు.ఉద్యోగ ఉపాధ్యాయులు వారు పడుతున్న ఇబ్బందులను వివరించారు.ఈ నిరసన కార్యక్రమానికి మద్దతుగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు పి అర్ టి యు అద్యక్షులు మోహన్ రెడ్డి,టిఎస్యుటిఎఫ్ అద్యక్షులు సత్యనంద్,?ఉపాధ్యాయ నాయకులు కృష్ణవేణి,శ్రీకాంత్,ఉపాధ్యాయ సంఘాల నాయకులు వెనిగల్ల సురేష్, కేశ పురం రమేశ్ లు పాల్గొని మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నేతలు మాట్లాడుతూ, నిజామాబాద్ లో 317 జివోలో భాగంగా జిల్లాలు మారిన ఉద్యోగ,ఉపాధ్యాయులందరూ న్యాయం కోసం ధర్మ పోరాటంలో దీక్షలో పాలోని సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న సందర్భంలో ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగ,ఉపాధ్యాయులందరికీ వారి జిల్లాలకు కేటాయించాలని అన్నారు. గత ప్రభుత్వం హయంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు అన్యాయం జరిగిందని,ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు.ఉపాధ్యాయుల వల్లనే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల అభ్యున్నతి సాగుతుందని,ఉపాధ్యాయులు మాత్రం ఇతర జిల్లాలకు పంపడం వలన కుటుంబానికి దూరమై,చిన్న చిన్న పిల్లలను వదిలేసి ఎంతో మానసిక వేదన అనుభవిస్తున్నారన్నారు.ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఉద్యోగులకు న్యాయం చేయాలని అన్నారు.

# ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలతో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమావేశం...





కబురు న్యూస్,బోధన్ నవంబర్10..
బోధన్ ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలతో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదివారం సమావేశం నిర్వహించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, పాఠశాలలోని వసతి గృహంలో ఉంటున్న విద్యార్థులకు పోషకాహార భోజనం అందించాలని ఎమ్మెల్యే పాఠశాల యాజమాన్యాలకు సూచించారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యపై నిర్లక్ష్యం వహించిందని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. దీంతో రాష్ట్రంలో విద్యావ్యవస్థ గాడి తప్పిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది లోనే విద్యా వ్యవస్థ పై ప్రత్యేక శ్రద్ధ కనబర్చి ప్రణాళికా బద్ధంగా ముందుకు



తీసుకెళ్తున్నామన్నారు. ఉన్నత విద్య కోసం దూర ప్రాంతాల నుంచి చదువుకునేందుకు విద్యార్థులు బోధన్ కు వస్తుంటారని, వారి నమ్మకాలను వమ్ము చేయకుండా నాణ్యమైన విద్యను అందించాలని యాజమాన్యాలకు సూచించారు. ప్రతి విద్యార్థికి సబ్జెక్టులో 75శాతం మార్కులు వచ్చేలా ఉపాధ్యాయులు భోదించాలని, లేకుంటే ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ని ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ముందుగా పాఠశాల విద్యార్థులతో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి, ట్రస్మా జిల్లా గౌరవ అధ్యక్షులు శ్యాంసుందర్ రెడ్డి, సలహాదారులు దిగంబర్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు కొడాలి కిషోర్, కోశాధికారి సత్యనారాయణ, బోధన్ డివిజన్ అధ్యక్షులు రాజు, పట్టణ అధ్యక్షులు హరి, కృష్ణమోహన్, శ్రీనివాసరావు, రమణారెడ్డి, చౌడారెడ్డి, సురేష్, జయప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

# బిలోలిలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన కార్పొరేషన్ చైర్మన్ కాసుల



కబురు న్యూస్ దెగ్లూర్ నవంబర్ 10
మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా దేగ్లూర్ శాసనసభ నియోజకవర్గ పరిధిలోని బిలోలి తాలూకాలోని రుద్రాపూర్, బరూర్, భామిని, బిలోలి గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్




చైర్మన్ కాసుల బాలరాజ్ స్థానిక నాయకులతో కలిసి కాంగ్రెస్ అభ్యర్థి నివర్తి రావుకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించే



బాధ్యత కార్యకర్తలు తీసుకొని, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించే విధంగా కార్యకర్తలు కష్టపడి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఊట్పల్లి గ్రామ చెరువు అలుగు తూమును పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు...

కబురు న్యూస్,బోధన్ నవంబర్10..
బోధన్ మండలంలోని ఊట్పల్లి గ్రామ చెరువు అలుగు తూమును నీటి పారుదల శాఖ అధికారులు పరిశీలించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి అదేశాల మేరకు ఆదివారం ఇరిగేషన్ డిప్యూటి డీఈ లోక్యానాయక్ ఊట్ పల్లి గ్రామంలోని చెరువు అలుగు తూమును పరిశీలించి రెండు రోజులలో నిర్మాణ పనులను చేపడతామని గ్రామస్థులకు తెలిపారు. ఈ సందర్భంగా ఊట్పల్లి గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు టప్పా సాయిలు, సాయిరెడ్డి, బల్లేపు నర్సయ్య, జమీల్, సూరి, రైతులు కొత్తింటి సాయిలు, దండు డ్రైవర్ సాయిలు హర్షం వ్యక్తం చేస్తూ



ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కి, సహకరించిన టిపీసీసీ డేలిగేట్ గంగాశంకర్, కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు నాగేశ్వర్ రావు లకు కృత్ఞతలు తెలిపారు.

# ముగిసిన విజయ్ హై స్కూల్ 44 వ టాలెంట్ షో






**– విజయ్ హై స్కూల్ టాలెంట్ షో ముగింపులో మాట్లాడిన అతిథులు...**



**కబురు న్యూస్,నిజామాబాద్,నవంబర్ 10 :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని విజయ్ హై స్కూల్ 44 వ టాలెంట్ షో ఆదివారం రోజున విజయవంతంగా ముగిసింది.రెండవ రోజున హాజరైన అతిథులు విద్యార్థుల భవిష్యత్తునుద్దేశించి మాట్లాడారు..అన్ని రంగాలలో విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమని,ప్రతి ఒక్కరికి జ్ఞానం ముఖ్యమైనదని వసంత టూల్స్ క్రాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ ఫౌండర్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ దయానంద్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వసంత టూల్స్ క్రాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ ఫౌండర్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ దయానంద్ రెడ్డి,ద్వి భాష రచయిత,జర్నలిస్ట్ మరియు భాషా అనువాది అంబికా ఆనంద్ హాజరయ్యారు.ముందుగా
ఎంతోమంది నిరుపేదలకు విద్యను అందించేందుకు కృషి చేసి వారి ఉజ్వల భవిష్యత్తుకు పాటుపడడమే కాకుండా,వృద్ధుల కోసం ఆలంబన వృద్ధాశ్రమం(అంకాపూర్) ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి (గడ్డం రాజిరెడ్డి) పైపుల రాజిరెడ్డి మన మధ్య లేకపోవడం బాధాకరమని ఈ సందర్భంగా గుర్తు చేశారు.పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వసంత టూల్స్ క్రాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ ఫౌండర్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ దయానంద్ రెడ్డి మాట్లాడుతూ, పాఠశాలలో విద్యార్థులు అన్ని కార్యక్రమంలో పాల్గొని ఉన్నత స్థాయిలో ఉండడం మునుముందు భవిష్యత్తులో విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాలను చేరుకోవాలంటే చదువు చాలా ముఖ్యమన్నారు. విద్యార్థులలో ముఖ్యంగా నాలెడ్జ్తోపాటు క్రమశిక్షణ ఉన్నప్పుడు ముందుకు వెళ్లడం సాధ్యమవుతుందన్నారు. రాకుంటే నేర్చుకోవాలి తప్ప తప్పు చేయకూడదు అన్నారు. ఎంత నేర్చుకుంటే అంత బాగుంటుందన్నారు. నేర్చుకున్నప్పుడే సమాజంలో మంచి పేరు, మంచి మనిషిగా గుర్తింపు లభిస్తుందన్నారు. చదువుతోపాటు కల్చరల్ యాక్టివిటీస్ తో పాటు క్రీడలు తదితర రంగాలలో విద్యార్థులు ముందుకు వెళ్లడం చాలా గొప్ప విషయం అన్నారు. ప్రస్తుతం ఉన్న సమాజంలో పలు అంశాలపై క్షుణ్ణంగా విద్యార్థిని విద్యార్థులకు వివరించారు.ద్వి,భాష రచయిత,జర్నలిస్ట్ అండ్ ట్రాన్స్లేటర్ అంబికా ఆనంద్ మాట్లాడుతూ,తల్లిదండ్రులు పిల్లలను సంరక్షిస్తూనే వారికి చిన్నతనం నుండే అన్ని పనులను అలవాటు చేయించాలన్నారు.తల్లిదండ్రులు కాలక్షేపం చేయకుండా పిల్లలతో సంతోషంగా గడపాలన్నారు. పిల్లలపై శ్రద్ధ చూయించినప్పుడే పిల్లల భవిష్యత్తు బాగుంటుందన్నారు.డబ్బుల విషయం పిల్లల ముందు మాట్లాడకూడదన్నారు.చిన్నతనం నుండి ప్రతి ఒక్కటి విద్యార్థులకు తెలియజేస్తూనే భవిష్యత్తు కార్యాచరణ చెప్పాల్సిన బాధ్యత పాఠశాలలో గురువులదైతే ఇంటి వద్ద తల్లిదండ్రులదే అని తెలియజేశారు.అలరించిన చిన్నారుల నృత్యాలు వార్షికోత్సవంలో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థులకు 2023-24 సంవత్సరానికి అన్ని రంగాలలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రతిభా పురస్కారాలను అందించారు.అనంతరం ముఖ్య అతిథులను విజయ్ పాఠశాల తరఫున









మెమెంటో,శాలువాలతో సత్కరించారు. సాంస్కృతిక కార్యక్రమంలో చిన్నారులు కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి అమృతలత, రమాదేవి, లలిత దేవి, విజయ భారతి,విజయ లక్ష్మి, మధు, కరస్పాండెంట్ ప్రభాదేవి అకాడమిక్ డైరెక్టర్ వసంత, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ సుజాత, ప్రిన్సిపల్ విజేత, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# నూతన బ్యాంక్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా. పట్లోళ్ల సంజీవరెడ్డి నారాయణఖేడ్ శాసనసభ్యులు



**కబురు న్యూస్, దినపత్రిక సంగారెడ్డి జిల్లా**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని ఆదర్శ్ కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ బ్రాంచ్ నీ ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డా. పట్లోళ్ల సంజీవరెడ్డి. అనంతరం వారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరగింది ఆదర్శ్ కోఆపరేటివ్ బ్యాంక్ సీఈవో వెంకటరమణ ఎమ్మెల్యేని శాలువా పూలదండతో ఘనంగా సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంకును అందుబాటులో తీసుకురావడం చాలా సుభ సూచికం అన్నారు, ప్రజలు బ్యాంకు అవసరాలను సద్వినియోగం చేసుకోవడానికి మంచి అవకాశం ఉందన్నారు, బ్యాంకుల ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు రుణాలను ఇచ్చి చేదోడు వాదోడుగా ఉంటూ వారి ఆర్థిక స్థితిగతులను పెంచే విధంగా ఉండాలన్నారు, ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బోజిరెడ్డి, తాహెర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, రమేష్ చౌహాన్, సద్దాం కౌన్సిలర్, శంకర్ ముదిరాజ్, ముంతాజ్ సెట్,జైపాల్ రెడ్డి, గౌస్ చిస్థి,కొంగరి దిలీప్ రెడ్డి నియోజకవర్గ అధ్యక్షులు,రాజు,మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదవశాత్తు వడ్లలోడు ట్రాక్టర్ బోల్తా...

## తప్పిన పెను ప్రమాదం...





**కబురు న్యూస్, శంకర పట్నం నవంబర్ 10**
ప్రమాదవశాత్తు ఓ ట్రాక్టర్ బోల్తా పడి పెను ప్రమాదం తప్పిందని గ్రామస్తులు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఆదివారం కరీంనగర్ జిల్లా, హుస్నాబాద్ నియోజకవర్గం, చిగురు మామిడి మండలం, రేకొండ గ్రామానికి చెందిన ఓ రైతు వడ్లను ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కొనుగోలు కేంద్రంలో చాడ సతీష్ రెడ్డి అనే తన ట్రాక్టర్ లో దిగుమతి కోసం కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మానకొండూరు నియోజకవర్గం మొలంగూర్ గ్రామానికి రాగా మార్గమధ్యంలో గ్రామంలో పిల్లి అడ్డు రావడంతో డ్రైవర్ సతీష్ రెడ్డి ఒక్కసారిగా పిల్లిని తప్పించబోయి సడెన్ బ్రేక్ వేయడంతో వడ్ల లోడుతో ఉన్న ట్రాక్టర్ బోల్తా పడిన ఘటన జరిగిందని ఈ ఘటనలో డ్రైవర్ సతీష్ రెడ్డి చాకచక్యంగా వ్యవహరించి, తన ప్రాణాలను కాపాడుకొని, బయటపడ్డాడని దీంతో పెను ప్రమాదం తప్పిందని గ్రామస్తులు తెలిపారు.

# విశ్వ శాంతి కై శ్రీ లక్ష్మీనారసింహ స్వామి వారి కళ్యాణం, కరపత్ర ఆవిష్కరణ



**కబురు న్యూస్, నర్సంపేట నవంబర్ 10**
శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ద్వారకపేట ఆదివారం, శ్రీశ్రీశ్రీ పరమహంస పరివ్రజకాచార్య త్రిదండి శ్రీమన్నారాయణ చిన జీయర్ స్వామి వారి మంగళశా షనములతో కార్తీక మాసం పురస్కరించుకొని శుద్ధ ఏకాదశి తేదీ. 12.11.2024 మంగళవారం రోజున సాయంత్రం 6 గంటలకు డేఫిడిల్ స్కూల్ నర్సంపేట వేదికగా విశ్వ జగత్తు, ప్రకృతి, జలచరాలు, ప్రానులు మంచిగా ఉండాలని, ఉపద్రవాలు పోవాలని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కల్యాణోత్సవం సాయంత్రం 6 గంటలకు నిర్వహించబడుతుంధని ఈ సందర్భంగా కరపత్ర ఆవిష్కరణ కొమ్మాల ఆలయ ప్రధాన అర్చకులు రామాచార్య భక్తులచే ప్రారంభిచారు, కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ తోలుత వికాస తరంగణి నర్సంపేట శాఖ వారి ఆధ్వర్యంలో అదేరోజు సాయంత్రం 5 గంటలకు శ్రీ నారసింహ శతనామావలి, శ్రీలక్ష్మి అష్టోత్తరపూజలు శ్రీ విష్ణు సహస్ర నామ కార్యక్రమం, అనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కల్యాణోత్సవం నిర్వహించబడుతుందని ఈ కళ్యాణములో పాల్గొనే భక్తులు మిమి గోత్ర నామాలు వ్రాయించుకోవాలని , కావున మన నర్సంపేట పుర ప్రజలు దూర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చెయ్యాలని వికాస తరంగిని బాధ్యులు కృష్ణారావు రంగనాధ స్వామి ఒక ప్రకటనలో తెలిపారు, కార్యక్రమ ఆనంతరం స్వామి వారి కళ్యాణ ములో కూర్చున్న దంపతులకు స్వామి వారి శేష వస్రాలు, తలంబ్రాలు అందజేస్తారు, ఆనంతరం తీర్ద ప్రసాధ వితరణ జరుగుతుందని తెలిపారు, ఇట్టి వేడుకలకు వివాహార్డులు, గ్రహ దోషం ఉన్నవారు, విధ్యా ఉద్యోగం, సమస్యలు ఆటంకాలు ఉన్నవారు, చిన్నారులు ఇట్టి ఆధ్యాత్మిక కార్యక్రమం లో పాల్గొని మీ కోరికలు భక్తి శ్రద్దలతో పాల్గొని నేరవేర్చకోవాలని చెప్పారు..కార్యక్రమం లో విటి బాధ్యులు, అధిక సంఖ్యలో మహిళలు, ఆలయ అర్చకులు వెంకటాచార్య, శ్రీధరాచార్య తదితరులు పాల్గొన్నారు..

# కార్పొరేషన్ కమిషనరును కలిసిన కార్పొరేటర్లు



**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,నవంబర్ 10 :**
నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన దిలీప్ కుమార్ ను భారతీయ జనతాపార్టీ ఫ్లో ర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి పార్టీ కార్పొరేటర్లతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్ కు వారు శుభాకాంక్షలు తెలిపారు.తమ డివిజన్ ల పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కమిషనర్ కు వివరించారు.ప్రతి డివిజన్ కు రూ.25లక్షల చొప్పున నిధులు కేటాయించాలని,తాత్కాలికంగా 25చొప్పున వీధి దీపాలు అందజేయాలని,కౌన్సిల్ సమావేశాన్ని త్వరగా నిర్వహించాలని కోరారు.స్రవంతి రెడ్డి వెంట కార్పొరేటర్ పంచ రెడ్డి ప్రవలిక,భాజపా నాయకులు ఇప్పకాయల కిషోర్,పంచ రెడ్డి శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు మహా పాదయాత్రకు ఆహ్వానం..

**- జిల్లా చైర్మన్ కుమారస్వామి..**

**కబురు న్యూస్,శంకర పట్నం నవంబర్ 10**
తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో చేపట్టిన మహా పాదయాత్రకు హాజరు కావాలని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కు ముందుండి పోరాడిన, ఉద్యమ బిడ్డ, మాజీ కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎంపీల ఫోరం మాజీ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆహ్వానించినట్లు ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కనకం కుమారస్వామి ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ ఈనెల 27 ,28 తేదీలలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో తెలంగాణ కాశీగా పేర్కొన్న



వేములవాడ రాజరాజేశ్వర స్వామి సన్నిధికి, చేపట్టిన పాదయాత్ర కు హాజరుకావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కలిసి ఆహ్వానించినట్లు చెప్పారు. మంత్రి ప్రభాకర్ గౌడ్ సానుకూలంగా స్పందించి తన వంతు సహాయ సహకారాలు అందించి, యాత్రకు తప్పకుండా హాజరవుతానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధి కనకం విద్యాసాగర్ తదితరులు ఉన్నారు.

# కౌశిక్ రెడ్డి ఒళ్ళు దగ్గర పెట్టుకో



- దళితుల పేరు మీద రాజకీయాలు చేస్తే చూస్తూ ఊరుకోం
- దళితులను అడుగడుగునా మోసం చేసింది టిఆర్ఎస్ పార్టీయే
- దళిత బందులో మీ ఎమ్మెల్యేలు మంత్రులు కమిషన్లు తీసుకున్న మాట వాస్తవం కాదా..?
- కాంగ్రెస్ పార్టీని గాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గాని విమర్శిస్తే నాలుక కోస్తాం.
- కరీంనగర్ జిల్లాలోని దళిత బంధు బాధితులతో కౌశిక్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తాం
- జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్.

**కబురు న్యూస్, కరీంనగర్ నవంబర్ 10 :**
దళితుల పేరు మీద రాజకీయాలు చేస్తే చూస్తూ ఊరుకోమని దళితులను అడుగడుగునా మోసం చేసింది టిఆర్ఎస్ పార్టీ అని కౌశిక్ రెడ్డి శృతిమించి మాట్లాడితే సహించేది లేదని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ అన్నారు.ఆదివారం కరీంనగర్ లో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితుల గురించి మాట్లాడే నైతిక హక్కు టిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు గానీ టిఆర్ఎస్ నాయకులకు గానీ లేదని దళిత ముఖ్యమంత్రి నినాదంతో ఆనాడు గద్దెనెక్కిన కేసీఆర్ మరియు టిఆర్ఎస్ పార్టీ మొదటి నుంచి దళితులను మోసం చేస్తూనే వచ్చారని ఆయన అన్నారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని మోసం చేసిన మాట వాస్తవం కాదా అని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. దళిత బంధు పథకం తీసుకువచ్చింది టిఆర్ఎస్ పార్టీ అని ఆ పథకంలో మొదటి విడత రెండో విడత అన్న అంశమే లేదు అని ఒకేసారి దళితుల ఖాతాలో డబ్బులు జమ చేస్తానని ప్రగల్బాలు పలికిన టిఆర్ఎస్ నాయకులు ఇప్పుడు రెండో విడత దళిత బంధు కోసం ఉద్యమాలు చేయడం సిగ్గుచేటుగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను కమిషన్లకు కక్కుర్తి పడి కాళేశ్వరం ప్రాజెక్టుకు దారిమల్లించి ఇప్పుడు ఏ మొఖం పెట్టుకొని ఉద్యమాలు చేస్తున్నారో చెప్పాలన్నారు. ఆనాడు ఎమ్మెల్సీగా ఉన్న పాడి కౌశిక్ రెడ్డి ఎందుకు రెండో విడత దళిత బంధు ఇప్పించలేదని ఈరోజు దళితుల గురించి మాట్లాడడానికి సిగ్గు లేదా అని ఆయన ప్రశ్నించారు. దళిత బందులో అక్రమాలు జరుగుతున్నాయని ఎమ్మెల్యేలు మంత్రులు కమిషన్లు తీసుకుంటున్నారని స్వయంగా ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్న మాటలు ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. దళితులను టిఆర్ఎస్ పార్టీ కేవలం ఓటు బ్యాంకు లాగానే చూసిందని కాంగ్రెస్ పార్టీకి మాత్రమే దళితుల మీద చిత్తశుద్ధి ఉందని దళితుల అభ్యున్నతికి మరియు వారి ఆర్థిక స్వావలంబనకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా కృషి చేస్తుందని అలాంటి కాంగ్రెస్ పార్టీ మీద నిందలేస్తే చూస్తూ ఊరుకోమని కౌశిక్ రెడ్డి నాలుక కోస్తామని ఆయన అన్నారు. దళితులను నిట్ట నిలువునా ముంచి ఇవాళ కేవలం వార్తల్లో కనిపించాలని ఉద్దేశంతో దొంగే దొంగ అన్నట్టుగా టిఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తున్నారని వారికి కరీంనగర్ జిల్లా దళిత కాంగ్రెస్ పక్షాన తప్పకుండా బుద్ధి చెపుతామని ఆయన తెలియజేశారు. వచ్చే వారంలో కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న దళిత బంధు బాధితులతో కౌశిక్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని ఇంకొకసారి కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తే భౌతిక దాడులకు కూడా సిద్ధమని ఆయన తెలియజేశారు. కౌశిక్ రెడ్డికి రాజకీయ బిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీ అనే విషయం మర్చిపోవద్దని కాంగ్రెస్ పార్టీ లేకపోతే ఈరోజు కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే గా కాదు కదా కనీసం వార్డు మెంబర్ గా కూడా గెలవడానికి అనర్హుడని ఆయన అన్నారు.ఇకనైనా కౌశిక్ రెడ్డి డ్రామాలు కట్టబెట్టి హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి మీద దృష్టి పెట్టాలని అంతేతప్ప దళితులను అడ్డం పెట్టుకొని రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తే మాత్రం ఎట్టి పరిస్థితుల్లో సహించమని దళితుల చేతిలో చెప్పు దెబ్బలు తినే రోజులు త్వరలోనే వస్తాయన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు వెన్నరాజ మల్లయ్య, జిల్లా కన్వీనర్లు జీడి రమేష్, హస్తపురం తిరుపతి, సానాది వెంకటేష్, మండల అధ్యక్షులు సాయిలు, అందమేకలశరాములు, మెరుగు సంపత్, దళిత కాంగ్రెస్ నాయకులు దండి రవీందర్ యనమల మంజుల, ములకల కవిత హస్త పురం తిరుమల, తంగేళ్ల కిరణ్, గాలి అనిల్, మంద మహేష్, రాజ్ కుమార్, లింగంపల్లి లక్ష్మణ్, అక్కపల్లి మల్లేశం, మహేందర్ , రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ కొలిపాక సతీష్ ఇంటికి మంత్రి పొన్నం ప్రభాకర్



**కబురు న్యూస్, జనగాం జిల్లా నవంబర్ 10.**
స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ కొలిపాక సతీష్ కు గత కొద్దిరోజుల క్రితం ఆక్సిడెంట్ కావడంతో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సతీష్ ఇంటికి వెళ్లి పరామర్శించి యోగ క్షేమాలూ తెలుసుకొని వెళ్లారు ఇంటికి కొలిపాక సతీష్ సునీత దంపతులు వాళ్ళ కుమారుడు ఈశ్వర్ ప్రసాద్ శాలువా కప్పారు మంత్రి వెంట సిద్దిపేట గ్రంధాలయ చైర్మెన్ లింగమూర్తి పీసీసీ నాయకులు అశోక్ రెడ్డి జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ కోటి స్వప్న తదితరులు పాల్గొన్నారు

## రేవంత్ రెడ్డి మాలలకు ఒత్తిడికి తలొగ్గడం వల్లే వర్గీకరణ జాప్యం.

- ఎస్సీ వర్గీకరణ అమలు కోసం పోరాటమే మార్గం..
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ..



**కబురు న్యూస్, కంటోన్మెంట్నవంబర్ 10.**
ఎస్సీ వర్గీకరణను అమలు చేసి దేశంలోనే తెలంగాణను తొలి రాష్ట్రంగా నిలబెడుతామని అసెంబ్లీలో ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ మాటను వంద రోజులు గడిచినా నిలబెట్టుకోలేదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ అన్నారు.ఆదివారం రిసాల బజార్ అంబేద్కర్ భవన్ లో మాదిగల ఆత్మీయ సమ్మేళనం ఇటిక శ్రీకిషన్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవిందు నరేష్ మాదిగ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలల ఒత్తిడికి తలొగ్గి ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకురావడంలో జాప్యం చేస్తున్నారని అన్నారు.కొంత మంది మాల ఎమ్మెల్యే లు కాంగ్రెస్ పార్టీ విధానాన్ని , రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రకటనను , చేవెళ్ళ డిక్లరేషన్ ను ధిక్కరించి మాట్లాడుతున్న వారిని కాంగ్రెస్ పార్టీ నుండి ఎందుకు సస్పెండ్ చేయడం లేదని ప్రశ్నించారు.ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి , కేఆర్ నాగరాజు లు పెడుతున్న సభల వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రొత్బలం ఉందని అన్నారు.మాలల మాట విని ఎస్సీ వర్గీకరణ లేకుండానే టిచర్ ఉద్యోగాలు భర్తీ చేసి రేవంత్ రెడ్డి మాదిగ జాతికి ద్రోహం చేశాడని అన్నారు. అసెంబ్లీలో ఇచ్చిన మాటకే కట్టుబడి లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగ ప్రజల్లో విశ్వాసం కోల్పోయాడని అన్నారు. ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.అలాగే ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ అమలు కోసం మరో పోరాటానికి మాదిగ ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో ప్రముఖ ప్రజవాగ్గేయకారులు మాష్టర్ జీ, ఎమ్మార్పీఎస్ జాతీయ కలమండలి అధ్యక్షులు ఎన్. వై. అశోక్,బిజెపి నాయకులు వంశా తిలక్ బిజెపి నాయకులు ఆరేపల్లి పరశురాం ,దుబ్బ మురళి ,నవీన్ చిన్న తదితరులు పాల్గొన్నారు..

## పేద ప్రజలకు నా సొంత నిధుల తో వైద్యం...కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్...



**కబురు న్యూస్, కంటోన్మెంట్ ,**
మడ్ పోర్ట్ సేయింట్ ఆంతోనిస్ చర్చ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో పాల్గొని పేదలకు మందులు పంపిణీ చేసిన కంటోన్మెంట్ శాసన సభ్యులు శ్రీగణేష్. అనంతరం శ్రీగణేష్ మాట్లాడుతూ ఒక వ్యక్తి అనుకుంటే ఏ పని సాధ్యం కాదని, కలిసికట్టుగా చేస్తేనే ఆ పని విజయవంతం అవుతుందని,అలాగే మెడికల్ క్యాంపు ఇంత విజయవంతం అవ్వడానికి కారణమైన చర్చ్ ఫాదర్ జోసఫ్ డాక్టర్ బాల్ రెడ్డి వారి బృందానికి అభినందనలు తెలిపారు... భవిష్యత్తులో అవసరమైన పేదలకు నా సొంత నిధుల నుండి కంటి ఆపరేషన్లు చేయిస్తానని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో చర్చ్ ఫాదర్ జోసఫ్,డాక్టర్ బాల్ రెడ్డి,లెస్లి,జేసుదాస్ తదితరులు పాల్గొన్నారు

## క్రీడా కారులకు ప్రోత్సాహం...ఎమ్మెల్యే శ్రీ గణేష్..



**కబురు న్యూస్, కంటోన్మెంట్**
రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియ వారు నిర్వహించే 62వ జాతీయ స్కేటింగ్ పోటీలలో ఎంపికైన అన్నా నగర్ కి చెందిన సాత్విక్ , మారేడ్ పల్లి అభిషేక్ ని అభినందించి శుభాకాంక్షలు తెలిపిన కంటోన్మెంట్ శాసన సభ్యులు శ్రీగణేష్.అనంతరం శ్రీగణేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించడానికి ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు..వచ్చే ఒలింపిక్స్ లో విశ్వ క్రీడా వేదిక పై తెలంగాణ బిడ్డలు సత్తా చాటాలన్న లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు.

## పద్మశాలి చేనేత కార్మికులు అమర్ స్రవంతి దంపతులు ఆత్మహత్య చేసుకున్న మృతుల కుటుంబాన్ని పరామర్శించిన సిరిసిల్ల శాసనసభ్యులు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**కబురు న్యూస్, సిరిసిల్ల నవంబర్ 10**
అప్పుల బాధలు, ఆర్థిక ఇబ్బందులు భరించలేక సిరిసిల్ల పట్టణంలోని 37వ వార్డు, వెంకంపేటకు చెందిన నేతన్న దంపతులు బైరి అమర్ - స్రవంతి శనివారం సాయంత్రం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి పొన్నం,ప్రణవ్.



**కబురు న్యూస్, జమ్మికుంట నవంబర్ 10**
హుజురాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్స్ లో మాజీ చెల్పూరు గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నేరెళ్ల మహేందర్ గౌడ్ కుమార్తె వివాహానికి హాజరైన రాష్ట్ర బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్.ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే అరేపల్లి మోహన్,సిద్ధిపేట గ్రంథాలయ కమిటీ చైర్మన్ కేడం లింగమూర్తి,కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబాన్ని పరామర్శించిన టీఎస్ టీఎస్ మాజీ చైర్మన్ డా. చిరుమిల్ల రాకేష్



**కబురు న్యూస్, పెద్దపల్లి నవంబర్ 10 :**
పెద్దపల్లి పట్టణానికి చెందిన తన చిన్ననాటి మిత్రుడు మన్మోహన్ గారి తండ్రి ఇటీవల మరణించగా వారి ఇంటికి వెళ్లి వారిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన టీఎస్ టీఎస్ మాజి చైర్మన్ , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. చిరుమిల్ల రాకేష్ కుమార్ గారు.వారి వెంట వారి చిన్ననాటి మిత్రుడు అజయ్, ప్రకాష్, శ్రీనాథ్, సత్యనారాయణ, శ్రీధర్, కృపాకర్ ఉన్నారు.

## చేనేత దంపతుల ఆత్మహత్యలు

- సిరిసిల్ల చేనేత కార్మికులు ఆత్మహత్యలకు రాష్ట్ర ప్రభుత్వమే కారణమని పూర్తి బాధ్యత వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించిన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి జేఏసీ చైర్మన్ వాసాల లక్ష్మీనారాయణ నేత



**కబురు న్యూస్, సిరిసిల్ల నవంబర్ 10**
రాజన్న సిరిసిల్ల: వాసాల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సిరిసిల్లలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి ఇంతవరకు దాదాపు 25 మంది పద్మశాలి చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని చేనేత కార్మికులు చేసేందుకు పని లేక.. గతంలో చేసిన అప్పులు తీర్చే మార్గం కనిపించక చేనేత దంపతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషాదకర ఘటన సిరిసిల్ల పట్టణంలోని వెంకంపేట్ లో జరిగింది. వెంకంపేట్ కు చెందిన బైరి అమర్ - స్రవంతి దంపతులు తమ ఇంట్లో దూలానికి చీరలతో ఉరి వేసుకొని ప్రాణాలు తీసుకున్నారు. బతుకమ్మ చీరలు సహా ప్రభుత్వం నుంచి సిరిసిల్ల పవర్ లూమ్స్ కు ఎలాంటి ఆర్డర్లు లేవు. దీంతో వేలాది మంది చేనేత కార్మిక కుటుంబాలు ఉపాధి కోల్పోయాయి. ఈక్రమంలో అమర్, స్రవంతి దంపతులకు బతుకు బండి లాగించే మార్గం కనిపించలేదు. వేరే దిక్కులేకనే ఇద్దరు ఉరి వేసుకొని ప్రాణాలు తీసుకున్నారని . ప్రభుత్వం ఆదుకోకుంటే సిరిసిల్ల మళ్లీ ఉరిసిల్లగా మారుతుందని నేత కార్మిక కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.రాజన్న సిరిసిల్ల జిల్లాలో

## సిపిఐ పార్టీది త్యాగాలు చేసిన చరిత్ర

- ప్రభుత్వంపై ప్రజలలో వ్యతిరేకత మొదలైంది
- సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి



**కబురు న్యూస్, కరీంనగర్ నవంబర్ 10**
సిపిఐ పార్టీ త్యాగాలు చేసిన చరిత్ర అని స్వతంత్రం కన్న ముందు తర్వాత చేసిన త్యాగాల ఫలితంగా 2025 డిసెంబర్ 26 నాటికి 100 ఏళ్ళు పార్టీ చేరుకున్నదని సిపిఐ జిల్లా కార్యదర్శి మరియు వెంకటస్వామి అన్నారు. శంకరపట్నం మండలం కేశవపట్నంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఏడాది పాటు సంస్థాగత నిర్మాణం సభ్యత్వం నమోదు సెమినార్లు, సధస్సులు, సైకిల్ ర్యాలీలు గ్రామ గ్రామాన ఎర్రజెండా ఎగరవేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీలు అమలు చేస్తామని ఉచిత బస్సు, గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రైతులకు సగం రుణమాఫీ చేసిందని పేర్కొన్నారు. నిరుద్యోగ భృతి, వృద్ధులు, వికలాంగులకు , వితంతువులకు పెంచుతామన్న పెన్షన్ పెంచకపోవడంతో ప్రజలలో ప్రభుత్వంపై వ్యతిరేకత ప్రారంభమైందని పేర్కొన్నారు. గత తొమ్మిదిన్నరా ఏళ్ల బిఆర్ఎస్ నిరంకుశ పాలనలో చూసిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇప్పటికి కూడా అధికారులపై పట్టు సాధించలేదని తెలిపారు. ఇంకా కొంతమంది అధికారులు టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సైద్యంతికంగా కాంగ్రెస్ పార్టీకి స్నేహపూర్వక మద్దతు ఇచ్చామని ఆ మద్దతు కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని , ఇంటి స్థలం లేకుంటే ఇంటి స్థలం కొనుగోలు చేసి నిర్మాణం చేపట్టాలని సూచించారు. టిఆర్ఎస్ పాలనలో వివిధ శాఖలలో చేసిన అప్పులను ప్రజలకు తెలిసేందుకు శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య , తాడవేణి రవి , పిట్టల రామస్వామి, పిట్టల తిరుపతి, కోలని తిరుపతి, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పలువురు నాయకులు..







**కబురు న్యూస్, వీణవంక, నవంబర్ 10.**
వీణవంక మండల కేంద్రానికి చెందిన గాదె ప్రసున్న - సంపత్ కుమార్తె వివాహం ఆదివారం కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండల కేంద్రంలో జరుగగా,వివాహానికి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు.కమలాపూర్ మండలం కన్నూరు గ్రామం చెందిన తక్కలపల్లి సత్యనారాయణ రావు కుమార్తె వివాహం హనుమకొండలో జరగగా, చెల్పూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు నేరెళ్ల మహేందర్ కుమార్తె వివాహం హుజురాబాద్ మధువని గార్డెన్లో జరగగా, వివాహానికి హాజరై,నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకలలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, ఎక్కటి రఘుపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుడిని పరామర్శించినమోకుదెబ్బ రమేష్ గౌడ్



**కబురు న్యూస్, ఖానాపురం నవంబర్ 10**
వరంగల్ జిల్లా ఖానాపురం మండలం బుదరావుపేట గ్రామానికి చెందిన రేసు చిన్న వెంకన్న గౌడ్ అనే గీత కార్మికుడు ఇటీవల గ్రామ సమీపంలోని సంగేమ్ కాలువ ఐనపల్లి దగ్గర తాటి వనంలో వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా మోకుజారీ ప్రమాద వషాత్తు కింద పడగా తీవ్ర గాయాల పాలైనాడు. సమీపంలో ని తోటి గీత కార్మికులు, కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నర్సంపేట ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించడం జరిగింది. విషయం తెలిసిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ ఆది వారం గాయపడిన గీత కార్మికుడు చిన్న వెంకన్న గౌడ్ ను పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్,మాట్లాడుతూ గాయపడిన చిన్న వెంకట్ గౌడ్ వివరాలను ఎక్సైజ్, బీసీ కార్పొరేషన్ కు పంపించడం జరుగుతుందన్నారు.గాయపడిన గీత కార్మికుడు చిన్న వెంకన్న గౌడ్ కు ప్రభుత్వం వెంటనే హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం 25 వేల రూపాయలు మంజూరు చేయాలని రమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమం లో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సాధానందం గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, బుదరావుపేట గౌడ సంఘం అధ్యక్షులు నారాగోని పరమేష్ గౌడ్,ఉపాధ్యక్షులు చిర్ర క్రాంతి కుమార్ గౌడ్, క్యాషియర్ మామునూరి మహేష్ గౌడ్, తిరుపతి గౌడ్, ఎల్లాగౌడ్ ,నర్సంపేట,మోకుదెబ్బ ఖానాపురం మండల అధ్యక్షులు జనగాం మల్లికార్జున్ గౌడ్,మేరుగు గంగాధర్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి బోడిగే మల్లేశం గౌడ్,కార్యదర్శి కొండి రాము గౌడ్, గౌడ్,యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు ఎరుకొండ కర్ణాకర్ గౌడ్, మర్ద రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

**- పిఏసిఎస్ చైర్మన్ సుకి నే రాజేశ్వర్ రావు**

**కబురు న్యూస్, నర్సంపేట నవంబర్ 10**
నాచినపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలోని నాచినపల్లి. తిమ్మంపేట లక్ష్మీపురం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పిఏసిఎస్ చైర్మన్ సుకి నే రాజేశ్వరరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సన్న వడ్లకు మార్కెట్ ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందిస్తున్నట్లు,ఎలాంటి నిబంధనలు లేకుండా రైతులు ఎన్ని క్వింటాలు పండించిన 500 బోనస్ ఇవ్వడం జరుగుతుంది అన్నారు .రెండు రకాల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి దొడ్డు రకం, సన్న రకం వడ్లను వేరు వేరుగా కొనుగోలు చేయడం జరుగుతుంది అన్నారు..కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు ధాన్యం అమ్మిన రైతులకు రెండు, మూడు రోజులలో డబ్బులు జమ చేసేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో దళారులకు అమ్మి మోసపోవద్దని ఈ కేంద్రాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గుడిపల్లి ధర్మారెడ్డి డైరెక్టర్లు నల్ల శ్యాంసుందర్ రెడ్డి , సురావు సంజీవరావు గోసంగి పురుషోత్తం , మొకి డే ప్రభాకర్ మెరుగు రాజు హనుమకొండ లలిత బాబు నరహరి సునీత రాజ్ కుమార్ రెడ్డి అజ్మీర సాంబయ్య కోమండ్ల సూరయ్య ,,మాజీ సర్పంచులు పెండ్యాల మమత రాజు శ్రీరామోజు ప్రభాకర్ , సంఘ సీఈవో సోమా ఓంకార్ ,సిబ్బంది యమ్ సుధాకర్ వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు




## రోజువారి నివేదికలను నిర్ణీత సమయంలోగా అందించాలి కలెక్టర్ రాహుల్ రాజ్.

**కబురు న్యూస్, దినపత్రిక మెదక్ నర్సాపూర్.**
**ఎన్యూమరేటర్లు ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వేలో అన్ని వివరాలు సేకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.**
**రోజువారి నివేదికలను నిర్ణీత సమయంలోగా అందించాలి.**
**ఎన్యుమేరేటర్స్ లకు పూర్తి అవగాహన వచ్చేవరకు సూపర్వైజర్స్ పర్యవేక్షణ చేపట్టాలన్నారు.**
**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



ఎన్యూమరేటర్లు ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వేలో అన్ని వివరాలు సేకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు.ఆదివారం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే ప్రక్రియను ఆయనక్షేత్రస్థాయిలో పర్యటించి సర్వే లో ఎన్యూమరేటర్లు వివరాలు సేకరించే, ఫారంలలో నమోదు చేసే విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు గణకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ప్రథమంగా చేపట్టిన ఈ ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రతి ఒక్క కుటుంబం పాల్గొనే విధంగా ప్రతిరోజు ప్రజలను చైతన్యపరిచేలా విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ఏ ఇంటిని కూడా వదలకుండా పక్కడ్బందీగా నిర్వహించాలన్నారు.ప్రతిరోజు సర్వే పూర్తి కాగానే సాయంత్రం ఐదు గంటలకు గూగుల్ షీట్ లో అప్లోడ్ ప్రారంభించాలని.. సాయంత్రం 6 గంటలకు పూర్తి సమాచారం జిల్లా కేంద్రానికి అందాలన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ సంబంధిత ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఫేక్ న్యూస్ పట్ల అప్రమత్తంగా ఉండాలి..

**- జర్నలిజం విభాగధిపతి డాక్టర్ సంగని మల్లేశ్వర్**





**కబురు న్యూస్, హనుమకొండ నవంబర్ 10.**
సమాజంలో సోషల్ మీడియా ద్వారా ఫేక్ న్యూస్ ఎక్కువగా వస్తున్నదని, రిపోర్టర్లు ఫేక్ న్యూస్ పట్ల అప్రమత్తంగా ఉండి వాస్తవాలను నిర్ధారించుకొని నిజమైన వార్తలను పాఠకులకు అందించాలని జర్నలిజం విభాగధిపతి డాక్టర్ సంగాని మల్లేశ్వర్ సూచించారు. ఆదివారం కాకతీయ విశ్వవిద్యాలయంలోని సిడిఓఈలో గల జర్నలిజం విభాగంలో ఫ్యాక్ట్ చెకింగ్ ఆఫ్ ఫేక్ న్యూస్ (తప్పుడు వార్తల పై వాస్తవ తనిఖీ) అనే అంశంపై సదస్సు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఫేక్ న్యూస్ వల్ల ప్రభుత్వాలే మారుతున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా హాజరైన సీనియర్ జర్నలిస్ట్ గోపగాని సప్తగిరి జర్నలిజం విద్యార్థులకు వాస్తవమైన వార్తను ఎలా గుర్తించాలో అవగాహన కల్పించారు. వెబ్ ప్రపంచాన్ని తప్పుడు సమాచారం ముంచెత్తి వేస్తోందని.. సమాజానికి ఇదో సవాల్ గా మారిందని గూగుల్ న్యూస్ ఇనిషియేటివ్ ఫ్యాక్ట్ చెక్ ట్రైనర్ సప్తగిరి గోపగాని తెలిపారు. తప్పుడు వార్తలను నివారించడానికి గూగుల్ ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసిందన్నారు. ఫ్యాక్ట్ చెకింగ్ కి సంబంధించిన టూల్స్ వినియోగించుకోవడం ద్వారా సోషల్ మీడియాలో వస్తున్న ఫేక్ న్యూస్ ని అరికట్టవచ్చని సూచించారు. కాకతీయ యూనివర్సిటీ జర్నలిజం విద్యార్థులకు ఫ్యాక్ట్ చెకింగ్ పై సప్తగిరి అవగాహన కల్పించారు. ఫేక్ న్యూస్ కనిపెట్టడానికి.. వాటి మూలాలు కనుక్కోవడానికి అవసరమైన పలు టూల్స్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కంజర్ల నరసింహా రాములు, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, డాక్టర్ శంకర్, డాక్టర్ చిరంజీవి, జర్నలిజం మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పక్కడ్బందీగా చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- ఆశ్రమ పాఠశాలలను తనిఖీ చేసిన కలెక్టర్
- నర్సంపేట డివిజన్ పరిధిలో పర్యటించిన కలెక్టర్



**కబురు న్యూస్, నర్సంపేట నవంబర్ 10**
సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పక్కడ్బందీగా చేపట్టాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు.సామాజిక, ఆర్థిక, విద్య ,ఉపాధి, రాజకీయ కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ఆదివారం వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని ఖాదర్ పేట గ్రామంలో, నర్సంపేట మండలం ఆకుల తండా, నల్లబెల్లి మండలం రుద్రాగూడెం గ్రామాల్లో ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే తీరును క్షేత్ర స్థాయిలో కలెక్టర్ పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు గణకులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఇంటింటికి అతికించిన స్టిక్కర్లను పరిశీలించి సర్వేకు సంబంధించిన ప్రొఫార్మలను పరిశీలించారు. సర్వే లక్ష్యాలు నేరవేర్చే బాధ్యత ఎన్యుమరేటర్ల పై ఉందన్నారు. నిర్దేశించిన ఫారంలో ఇచ్చిన ప్రతి అంశాన్ని ప్రజల వద్ద నుండి సేకరించాలన్నారు. ఏ ఇంటిని వదిలి పెట్టొద్దని, అందుబాటులో లేని వారి దగ్గరికి మరోసారి వెళ్లాలని సూచించారు. సర్వేలో ఎలాంటి తప్పులు దొరలకుండా జాగ్రత్తగా చేపట్టాలని అన్నారు. అవసరమైతే ఎన్యుమరేటర్లకు అదనపు సిబ్బందిని కేటాయించాలని నోడల్ అధికారులను ఆదేశించారు.

### ఆశ్రమ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద చెన్నారావుపేట మండలం లోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయం, జూనియర్ కళాశాలలను, తెలంగాణ మైనార్టీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను, నల్లబెల్లి మండలంలోని మూడుచెక్కలపల్లి ప్రభుత్వ వెల్ఫేర్ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. వసతి గృహాల్లో ఏర్పాటుచేసిన ఫిర్యాదుల పెట్టలలోని ఫిర్యాదులను కలెక్టర్ పరిశీలించి ఆయా ఫిర్యాదులను పరిష్కరించేందుకు వార్డెన్లకు, ప్రిన్సిపల్ లకు తగు సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యాస సామర్ధ్యాలను పరిశీలించారు.విద్యా ప్రమాణాలు మౌలిక సదుపాయాల గురించి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు.హాజరుతో పాటు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించడంపై ఆరా తీశారు.తరగతి గదులను, వంటశాలలను,స్టోర్ రూమ్ లను తనిఖీ చేశారు.తాజా సరుకులను అందించాలని, హాస్టల్ పరిసరాలను శుభ్రతను పాటించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రామిరెడ్డి, ముఖ్య ప్రణాళిక అధికారి గోవిందా రాజన్, తహసిల్దార్లు ఫణి కుమార్, ఎంపీడీవోలు మండల ప్రత్యేక అధికారులు వాణి,వార్డెన్లు, ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పిఏసిఎస్ చైర్మన్ సుకి నే రాజేశ్వర్ రావు



**కబురు న్యూస్, నర్సంపేట నవంబర్ 10**
నాచినపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలోని నాచినపల్లి. తిమ్మంపేట లక్ష్మీపురం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పిఏసిఎస్ చైర్మన్ సుకి నే రాజేశ్వరరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సన్న వడ్లకు మార్కెట్ ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందిస్తున్నట్లు,ఎలాంటి నిబంధనలు లేకుండా రైతులు ఎన్ని క్వింటాలు పండించిన 500 బోనస్ ఇవ్వడం జరుగుతుంది అన్నారు .రెండు రకాల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి దొడ్డు రకం, సన్న రకం వడ్లను వేరు వేరుగా కొనుగోలు చేయడం జరుగుతుంది అన్నారు..కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు ధాన్యం అమ్మిన రైతులకు రెండు, మూడు రోజులలో డబ్బులు జమ చేసేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో దళారులకు అమ్మి మోసపోవద్దని ఈ కేంద్రాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గుడిపల్లి ధర్మారెడ్డి డైరెక్టర్లు నల్ల శ్యాంసుందర్ రెడ్డి , సురావు సంజీవరావు గోసంగి పురుషోత్తం , మొకి డే ప్రభాకర్ మెరుగు రాజు హనుమకొండ లలిత బాబు నరహరి సునీత రాజ్ కుమార్ రెడ్డి అజ్మీర సాంబయ్య కోమండ్ల సూరయ్య ,,మాజీ సర్పంచులు పెండ్యాల మమత రాజు శ్రీరామోజు ప్రభాకర్ , సంఘ సీఈవో సోమా ఓంకార్ ,సిబ్బంది యమ్ సుధాకర్ వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు

# సలార్ 2 పోస్టర్ షేర్ చేసిన హాలీవుడ్ హీరో..

**కబురు సినిమా నవంబర్ 10..**
కన్నడ ప్రముఖ డైరెక్టర్ ప్రశాంత్ నీల్, యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ కాంబినేషన్ లో వచ్చిన సలార్ బ్లాక్ బాస్టర్ హిట్ అయ్యింది. ప్యాన్ ఇండియా భాషలలో రిలీజ్ అయిన ఈ సినిమా దాదాపుగా రూ.700 కోట్లు (గ్రాస్) కలెక్ట్ చేసింది. దీంతో సలార్ 2: శౌర్యంగ పర్వం పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం ప్రభాస్ ఇతర సినిమాలతో బిజీగా ఉండటంతో వచ్చే ఏడాది సలార్ 2 షూటింగ్ ప్రారంభం కానుంది.అయితే కొరియన్ – అమెరికన్ నటుడు సూపర్ స్టార్ లీ డాంగ్–సియోక్ సోషల్ మీడియాలో షేర్ చేసిన స్టోరీ ప్రస్తుతం టాలీవుడ్ లో హాట్ టాపిక్ గా మారింది. డాన్ లీ సలార్ 2 పోస్టర్ ని తన అధికారిక ఇన్స్టాగ్రామ్ లో షేర్ చేశాడు. ఈ స్టోరీలో థంబ్స్ సింబల్ కూడా జోడించాడు. దీంతో సలార్ 2 లో డాన్ లీ కూడా నటిస్తున్నాడా అనే చర్చలు మొదలయ్యాయి.అయితే గతంలో ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్ లో వస్తున్న స్పిరిట్ సినిమాలో డాన్ లీ కీలకపాత్రలో నటిస్తున్నట్లు పలు వర్తకు బలంగా వినిపించాయి. కానీ స్పిరిట్ సినిమా యూనిట్ మాత్రం ఈ విషయంపై స్పందించలేదు.ఈ విషయం ఇలా ఉండగా హాలీవుడ్ లో డాన్ లీ నటించిన సినిమాలకి మంచి క్రేజ్ ఉంది. అలాగే యాక్షన్ సినిమాలతో డాన్ లీ మంచి క్రేజ్ ని కలిగి ఉన్నాడు. దీంతో డాన్ లీ క్రేజ్ ని క్యాష్ చేసుకుని హాలీవుడ్ లోకి ఎంటర్ అయ్యేందుకు టాలీవుడ్ డైరెక్టర్లు ప్లాన్ చేస్తున్నారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి.




## అల్లు అర్జున్‌కు రష్మిక సిల్వర్ కానుక

**కబురు సినిమా నవంబర్ 10..**
'పుష్ప ది రూల్' తో అలరించేందుకు సిద్ధమయ్యారు నటుడు అల్లు అర్జున్ నటి రష్మిక . ఈ నేపథ్యంలో దీపావళి కానుకగా రష్మిక తనకు ప్రత్యేక కానుక పంపించినట్లు అల్లు అర్జున్ తెలిపారు."వెండి కానుకగా అందుకుంటే ఆ వ్యక్తికి అదృష్టం వరిస్తుందని మా అమ్మ చెప్పారు. ఈ వెండి వస్తువు, స్వీట్స్ తప్పకుండా మీకు మరెంతో లక్, పాజిటివిటీ, ప్రేమ అందిస్తాయని నమ్ముతున్నా" అనే సందేశాన్ని ఆమె పంపించారు. ఈ నోట్‌ను షేర్ చేస్తూ.. "థాంక్యూ మై డియర్.. ఇప్పుడు మరెంతో అదృష్టం కావాలి" అని అల్లు అర్జున్ రాసుకొచ్చారు. దీనిపై రష్మిక స్పందిస్తూ.. "బాక్సాఫీస్ వద్ద 'పుష్ప' తప్పకుండా రూల్ చేస్తుంది. మన కష్టానికి తగిన ప్రతిఫలం లభిస్తుంది. ప్రేక్షకులు మన శ్రమను గుర్తిస్తారు. ఆ విషయంలో నేను ఎంతో నమ్మకంతో ఉన్నా" అని పేర్కొన్నారు.ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో సుకుమార్ దర్శకత్వంలో 'పుష్ప ది రైజ్' పేరుతో తొలి భాగం 2021లో విడుదలైంది. పుష్ప రాజ్‌గా అల్లు అర్జున్ ఊరమాస్ యాక్షన్, శ్రీవల్లిగా రష్మిక నటన సినీ ప్రియులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కూలీ స్థాయి నుంచి ఎర్రచందనం సిండికేట్‌ను శాసించే స్థాయికి పుష్ప ఏవిధంగా ఎదిగాడనే విషయాలను పార్ట్ 1లో చూపించారు. దీనికి కొనసాగింపుగా 'పుష్ప ది రూల్' సిద్ధమవుతోంది. ప్రస్తుతం ఇది చిత్రీకరణ దశలో ఉంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాలు పెంచాయి. డిసెంబర్ 5న ఇది రిలీజ్ కానుంది. ఈసినిమాలో స్పెషల్ సాంగ్ కోసం శ్రీలీలను ఎంపిక చేసినట్లు వార్తలు వస్తున్నాయి.



## జైలర్ దర్శకుడితో ఎన్టీఆర్?



**కబురు సినిమా నవంబర్ 10..**
తెలుగు కథానాయకులు...తమిళ దర్శకుల కలయికలో పలు సినిమాలు రూపొందే అవకాశాలున్నాయి. రానున్న రెండు మూడేళ్లలో ఆ కలయికల జోరు స్పష్టంగా కనిపించనుంది. ఇప్పటికే పలు చిత్రాలు చర్చల దశలో ఉండగా కొత్తగా ఎన్టీఆర్ – నెల్సన్ దిలీప్‌కుమార్ కలయిక వెలుగులోకి వచ్చింది. 'జైలర్'తో ఘన విజయాన్ని సొంతం చేసుకుని, ప్రస్తుతం 'జైలర్2'ని పట్టాలెక్కించే పనిలో ఉన్న దర్శకుడు నెల్సన్ ఇటీవలే ఎన్టీఆర్‌ని కలిశారు. ఇద్దరి మధ్య కథా చర్చలు ఫలప్రదంగా జరిగినట్టు తెలుస్తోంది. త్వరలోనే ఈ కలయికలో సినిమా ఖరారయ్యే అవకాశాలున్నాయని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. ఎన్టీఆర్ ప్రస్తుతం 'వార్ 2'తోపాటు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఓ చిత్రం చేస్తున్నారు. 'దేవర 2' కూడా చేయాల్సి ఉంది. వీటి తర్వాత ఎన్టీఆర్ – నెల్సన్ కలయికలో సినిమా ఉంటుందా? అంతకంటే ముందే ఉంటుందా? అనేది తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకూ ఎదురు చూడాల్సిందే. రెండు ప్రముఖ నిర్మాణ సంస్థలు ఈ చిత్రాన్ని నిర్మించనున్నట్టు సమాచారం.



# ఇలాంటి విజయం కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నా: విద్యాబాలన్

**కబురు సినిమా నవంబర్ 10..**
బాలీవుడ్ నటి విద్యాబాలన్ కీలక పాత్రలో నటించిన చిత్రం 'భూల్ భూలయ్యా 3' . హారర్ కామెడీగా తెరకెక్కిన ఈ సినిమాలో మంజులిక పాత్రలో నటించారు. ఇటీవల విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. ఈ నేపథ్యంలో ఓ ఇంటర్వ్యూలో విద్యాబాలన్ సినిమా విశేషాలను పంచుకున్నారు."ప్రేక్షకులు మా చిత్రాన్ని విశేషంగా ఆదరిస్తున్నందుకు సంతోషంగా ఉంది. నా కెరీర్‌లో ఇదే బిగ్గెస్ట్ సక్సెస్. ఇలాంటి విజయం కోసం ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్నా. 'భూల్ భూలయ్యా' ఫ్రాంఛైజీలో భాగం అవుతానని.. మరోసారి మంజులిక పాత్ర పోషిస్తానని అస్సలు ఊహించలేదు. ఎన్నో ఏళ్లు అయినప్పటికీ ప్రేక్షకులు ఆ పాత్రను ఇంకా ఆదరిస్తున్నారు. నా ఆనందాన్ని మాటల్లో వర్ణించలేను" అని విద్యాబాలన్ తెలిపారు.మాధురీ దీక్షిత్‌తో కలిసి ఓ పాటకు డ్యాన్స్ చేయడంపై స్పందించారు. "నేనేమీ గొప్ప డ్యాన్సర్‌ని కాదు. మాధురీ దీక్షిత్ లాంటి డ్యాన్స్ ఐకాన్‌తో కలిసి సాంగ్ చేయాల్సి వచ్చినప్పుడు ఎంతో కష్టపడాలి. సెట్‌లోకి అడుగుపెట్టాక ఎప్పుడూ ఒత్తిడికి లోను కాలేదు. ఆమెతో సరితూగేలా డ్యాన్స్ చేయలేనని నాకు తెలుసు. కాకపోతే నా రోల్‌కు న్యాయం చేశా. జీవితంలో ఒక్కసారే ఇలాంటి అవకాశం దక్కుతుంది" అని చెప్పారు.2007లో అక్షయ్‌కుమార్ హీరోగా 'భూల్ భూలయ్యా' రూపుదిద్దుకుంది. ఇందులో మంజులిక పాత్ర పోషించారు నటి విద్యాబాలన్. ఈ కాన్సెప్ట్‌ను ఆధారంగా చేసుకుని కార్తిక్ ఆర్యన్ హీరోగా 2022లో 'భూల్ భూలయ్యా 2' విడుదలై ఘన విజయాన్ని అందుకుంది. ఇప్పుడు 'భూల్ భూలయ్యా 3' విడుదలైంది. అనీస్ బజ్మీ దర్శకత్వం వహించారు. త్రిప్తి డిమ్రి కథానాయికగా నటించారు. విద్యాబాలన్, మాధురీ దీక్షిత్ వంటి అగ్ర తారలు కీలక పాత్రల్లో కనిపించారు. ఇప్పటివరకూ ఈ చిత్రం దాదాపు రూ.150 కోట్లకు పైగా వసూలు చేసినట్లు అంచనా

## లేడీ సూపర్‌స్టార్ వెనకున్న నిజాలు



**కబురు సినిమా నవంబర్ 10..**
పాత్ర ఏదైనా అలవోకగా నటించి ప్రేక్షకులను మెప్పిస్తుంటుంది అగ్రతార నయనతార. ఇప్పటికే దక్షిణాదిలో తానెంటో నిరూపించుకున్న ఈ భామ.. గతేడాది 'జవాన్'తో హిట్ కొట్టి బాలీవుడ్‌లోనూ మెరిసింది. నటన పరంగా ఎంతో మందికి సుపరిచితమైన నయన్ వ్యక్తిగత జీవితం గురించి చాలా తక్కువ మందికి తెలుసు. ఇప్పుడా విశేషాలను ప్రపంచానికి తెలియజేయడానికి 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే డాక్యుమెంటరీ ఫిల్మ్‌ను మన ముందుకు తీసుకురాబోతుంది ప్రముఖ ఓటీటీ నెట్‌ఫ్లిక్స్. తాజాగా దీనికి సంబంధించిన ట్రైలర్‌ను ఇన్‌స్టా వేదికగా విడుదల చేసింది. "లేడీ సూపర్‌స్టార్ వెనకున్న నిజాలు. కుటుంబం, స్టార్‌డమ్‌కి మించిన ఆమె వ్యక్తిగత జీవిత కథ..'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్" అని వ్యాఖ్యల్ని జోడించింది. ఇందులో నయన్ జీవితంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొందంటూ నాగార్జున, ఆమె లేడీ సూపర్‌స్టార్ అని రానా.. ఇలా చిత్రపరిశ్రమలోని పలువురు నటులు నయనతార గురించి వారి అభిప్రాయాలను పంచుకున్నారు. నయన్ చిన్నతనం నుంచి పెళ్లి వరకూ జరిగిన ప్రయాణాన్ని చూపించనున్న ఈ డాక్యుమెంటరీ ఫిల్మ్ ఈ నెల 18న విడుదల కానున్నట్లు తెలిపింది నెట్‌ఫ్లిక్స్.

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com